Acc. no. 150

విజయ మంగళమ్

(మధురభక్తి గీతములు)

1525/1-29



1833
ROP

కూర్పు :
ఎ. దుర్గారావు, ఎం. ఎ. యల్.

Acc. No 150

విజయ మంగళము

(మధుర భక్తి గీతములు)

12.5/1-29

ధరణి దివిగ జేసి మమ్ము
పూర్ణ మానవులుగ దిద్దు।
విజయ మంగళమును గూర్చు
విశ్వజనులు తోడనుండ।

కూర్పు :
పి. దుర్గారావు, యం. ఏ. యల్.

సమర్పణ:

అహర్నిశలూ

నా మదిలో వెలిగే

నీకే/

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణామునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగాని కారు. కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనివెళ్ళి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానంచిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఎన్నాళ్ళ నుండియో

ఎన్నాళ్ళనుండియో నిను జూడాలనుచు
కనులు కాయలుకాచెఁ గనిపింపవేమయ్య!
నా హృదయ కుసుమమును నమ్మి యర్పించితిని
నామీద దయలేదా! నను గావ రావా!

దుక్కలెన్నున్నవో సూటిగా నేనన్ని
పూలు తెచ్చి నీకుఁ బూజ జేసితిని
నా భక్తి నచ్చదో! నను మెచ్చవెందుకో!
నామీద రావేల! నవరాగ సుధలు!

కోటిరేకలు విరియు కొలని నెత్తమ్మివలె
నీ సన్నిధిని మదిని నిలిపియుంచితిని!
శ్రీచరణములు మోపి చిలికించి నీకరుణ
నను నీలో జేర్చుకొని నావ దరిజేర్చు!

ఏనాటి విరహమో! ఈ ప్రేమ యావలపు!
జన్మ జన్మలనుండి జాలువారినది!
కోటి జన్మల గీతి! కోటి జన్మలవీణ
పాడుచూ మీటుచూ పయనించుచుంటి!

నీవనంతుడవయ్య! నిఖిల లోకములకు
చపల చంచలుడ నే జడుడ మూఢుడను
ఎన్ని జన్మలుగాని యెన్ని యుగములుగాని
నీ ధ్యానమును సలిపి నీపూజ సేతు!

నే విసుపు జెందను! నే కలతఁ బొందను!
ప్రియ దర్శనముకొఱకుఁ ప్రతీక్షింతు!

మధురమైన నీదు రూపు

మధురమైన నీదురూపు మఱపురాదు ఎందుచేత,
ప్రియమైన నాదు హృదిని నిలుచునేల నీమూర్తి।

లోకరీతి మఱచిపోతి లోకులనిల మఱచిపోతి
కానిపించు జగతిలీల కలగ నాకు గానిపించు,
నేనెవరినో తెలుపలేను నిజము నాకు స్మృతులేవు
నీదు రూపు నాదుకనుల నిజమయిన సజీవమూర్తి।

చిత్రమందు నీదురూపు చిత్రమువలె నే దలచను
ఆత్మజనుని వలెనుదలచి యాత్మహైన వినతిసేతు।
విశ్వ జగతిలోకతలను నీరసముగ దలచుచుందు
వినగ తలచి దలచుటూహ నిజమయిన సువాస్తవంబు।

మూర్తియెదుట నిలిచి నీదు మోహనమృదు గానముతో
విమలమైన గీతపాడి వీణమీటి నటనసేతు,
మూర్తికదిలి నాట్యమాడు ముగ్ధలలిత యభినయముల
నాకదలిక లాగిపోవు నన్ను మార్పు ముంచి దేల్చు।

కొలకులందు తొంగిజారు కోటి దివ్యప్రభలతోడ
నిర్మలమగు నీటియందు నీదుమూర్తి గానిపించు,
నీదురూపు నిజమదేమొ। నేను నిజము కానదేమొ।
జలము అలలు కల్పితమగు ఛాయ నీదు వాస్తవంబా।

నాదరూపు నీదనీడ నరచికదులు ప్రతిబింబము
నిన్నుఁ జూచి పులకరింతు, నిన్నుఁ దలచి మురిసిపోదు
నీవు నిజము నీడ నిజము నిజము నాకు శాంతిలేదు,
నీడయందు నీడలిపి నిలిచినపుడె నాకుశాంతి।

అటవి యటవి పలుకలేను !

అటవి యటవి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను దెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆర్తనిధుల, యుగ యుగముల
నా మాటలు వినరావా, వినియుగూడ మరిచితివా,
అందులకిటు మౌనముగను సుందరముగ దెలియజేతు
అలజపత్ర హిమబిందువు జారిగాలను కదలునటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయనుపులు దయగలుగదు వినియుగూడ
మూగివోలె బలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలా ఊగి మనసు విరియునటుల,

భూమికంత మోందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక లేసితిగద,
మాటమంతి లేని. నీకు మధురముగను దెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు బాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకొఱకయి రోదనముల దెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ విలిచెదనిక
మౌని లోకరీతి నొడలి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావకుడను విరసమేల స్వామి! నాతో
ఎడయు నాకు సుదినమందు నేకమగుదు విన్నదిపొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదినమున వేమనియెదు, అటుకభావ మైటులగునో,

యుగయుగముల నుండి

యుగయుగములనుండి నీదు పాట పాడుచుంటినిగద
యుగయుగములనుండి నీదు బాట వెదకుచుంటినిగద

నీతమిట పాటపాడి వీధులన్ని తిరుగుచుంటి
మనిషిమనిషి ముఖముఖాల పలుపలు యడుగుచుంటి
నీదుజాడ గనినవారు నిఖిలమందు గానరారు,
నీటగెగె దెగెవిటుగను। స్వనములందు లయదప్పెను।

సాగి మన కలిసియున్న సరిత యెటుల వేఱులాను
కలిసియున్న మనకు నాడు గలిగెనెటుల వేఱుబాటు?
ప్రకృతియందు లేనివిధుల ప్రస్తుత మెటులంటె మనకు?
అంతులేని యీ పయనపు అంతమెప్పుడు జరుగనోకద।

ఒక్కటియయి యున్న మనకు మొక్కలైన నేటిమనకు
ఎంతకాల మెన్నినాళ్లు ఈవియోగ విరహయాత్ర?
చీకటిలో లద్దుపిలిచె చిత్తములయి కోయపోతి
మనము మలాల తలుపమేమొ? మన మనసులు అతుకవేమొ।

నిన్ను చేర నిన్ను బొంద నిర్మలమగు భక్తినిలిపి
పగలు రాత్రి క్షణము క్షణము పరవశమున విలుచుచుంటి
విరుల నీరమలనువలి నిరసించి పోతినయ్యా
అతిరిక్షణ మిడియె నన్ను నాదరించి దీవెనిమ్మ।

పర్వతముల పాదములు ధరణిజేర నెటులనుందు?
భువిని మొలుచు పూలమొక్క పూవుపూవు నెటులనుందు?
కలుషేధులలో వర్షధార కురియునటుల నీవు
కరుణాగలిగి దీనుని నను కనికరింతు వొక్కనాడు।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ, శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరమునచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగావి, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బృహద్గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాధుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధావస్థపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధవచనకుసుమములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

నాదు హృదిని భ్రమణమాయె

నాదుహృదిని భ్రమణమాయె, నామనసున భ్రాంతిగలిగె,
ఎదిఱిగెనో నాదుమదిని ఇదియిదియని దెలుపలేను.

నిన్ను తేర కాంతఁజేసి నిర్మలముగ మనమునిలుప
ఎట్టిచింత నామనసున నిండియుండగ వలనుఁబడదు
చిత్రముగను లోకమంత శిల్పమువలె గానిపించు
కానిపదిదు ఉన్నదంత కానిపించు లేనిదేదొ,

నింగినీలి యాకసమున నిండుపర్వ్చష్టి నిన్నుఁ జూడ
పిలిచేపు పటలియందు నీకురూపు జూపుచుండు
నేను కనులకలిపి నిలిచి నిఖిలమంత మఱచిపోదు
లోకమంత నన్నుఁ జూచి లోఁతదనుచు బరిహసించు,

మావికొమ్మనుండి వచ్చు మధురగీతికలను వినుచు
వీదు మురళీస్వనమనుచు నిలిచి పేరుకలర విందు
అటులనేను ఆకపసించి యాస్వనముల వినుచునుంద
పిచ్చిపట్టె ననుచు జనులు వచ్చి చుట్టు మూగుచుండ్రు,

స్థావరములు జంగమములు జగతినుండు సర్వములును
నీదు రూపములకువోలె నిలుచునేల నాదుకనుల?
ఎట్టిశబ్ద మేస్వనములు ఎచటవినిన నాదుచెవుల
మధుమురళీ స్వనములవలె మదికిదోచు నెందుచేత?

నిజము నాకు మతి భ్రమించె నీకొఱకయి యీ చపలము
నామనసున నిజము నీవు నవజ్యోతిగ వెలసితివిటు
చిత్రమువలె సతికిలివు శిలవలె మదినిలిచితివు
నీలా నేను గలియువఱకు నీరసింతు చంచలముగనయి,

నా తెనుగున వ్రాయుచుంటి!

నా తెనుగున వ్రాయుచుంటి। నా మనసును దెలుపుచుంటి।
నేను బొందు ననుభవముల నీకు లేఖ వ్రాయుచుంటి।

కోటికోటి లోకములల కోర్కెలెన్నొ సంబరములు
జగమునందు జీవులెన్నొ జడములెన్నొ లోకమందు
ఎన్నొపనులు నీకు నేను నున్నితముగ నొప్పుకుందు
ఎన్ని లేఖలని గనియెదవు? ఎన్ని వినతులను వినియెదు?

కోటికోటి ప్రజలు నిన్ను గోరి పూజ సేయుచుంద్రు
వేనవేల వినతుల నిను వేదనలను జుట్టుముట్టి
బంధనముల ప్రేమముడులఁ బరగ నిన్నుఁ గదలనీరు
ఇటుల నెంతమందిచేతఁ బిదుమల బడుచుంటివొ గద।

అరనిముసము శాంతిలేదు ఔను నాకు నిది తెలియును
మౌనమూనవెపుడు నీదు మది యెపుడును బరువులెత్తు।
ఎచటనేరి తేర్పవలెనొ, ఎచట నేరి గూర్పవలెనొ,
నటనసూత్రధారి నీవు। నడిపెదవిటు లోకములను।

కల్పనలను నేర్పుకూర్పి కథలనెన్నొ యల్లితిగద
మర్మమంత కథల నాదు మనసులోని మర్మముగద
అసలుకథను జూపవెపుడు ఆశయేమొ బదులెకాని
తెరను మూసియుంతు వెపుడు। తీయవుగద యెన్నటికిని।

మాతవుతవు, మనిషి నేను మరులుకొనుచు దిరుగుచుంటి
మందొ మాకొ బెట్టితివు మఱపుకొంటి నీవు స్వామి
నీ ప్రేమలు నన్ను దఱచె। నీ దలపులు నన్నుఁగలచె
నా తలపులు నంతమవగ నన్ను నీలొ గలుపుకొనుము।

ఈ విషాద గీతిక లిక

ఈ విషాద గీతికలిక నెన్నిమార్లు పాడనుప్రభూ!
పాడిపాడి విసువుబుట్టె పాటవినగ విసువులేరా!

జగతియందు నణువణువున జరుగుమార్పు లెల్లపుడును
ప్రాతక్రొత్త మార్పులంచి పరువులెత్తు ప్రతిక్షణమున
నానరిచిన పాపమేమొ! నాలొ మార్పు దేవెపుడును
ఎంతకాల మిట్లు లొగులుచు చింతచేసి రుదనతేరు!

కొమ్మలన్ని చిగురుదొడుగు గుబురుగ పూలెన్నొపూయు
విరులు మధువు లొలుకుచుండు విరివిగ పుప్పొడుల రాల్పు
నా మనసున విరులులేవు వర్ణకాంతి ప్రభలులేవు
చేంగూలు ప్రాణివలెను నేనుగలను జడువివోలె

నల్లరాళ్ళు గిరులదొరలు నలిగి పలిగి ప్రక్కలగును
ముద్దులొలుక నునుపుబారి మునులవోలె మార్పుతెందు
నల్లరాళ్ళు మార్పుజెందు నాలొనుంత మార్పురాదు
భూమిలోని లోహమువలె పుడమిపైది నేనుగలను

మార్పునొందు నదులు గిరులు మారు సకల కాననములు
లంకలెన్నొ నీటబుట్టు లంకలెన్నొ నీటమునుగు
సాగరమున దరులుమారు నరిగ క్రొత్త ద్వీపములలొ
అటుల మార్పుజెందనేమొ! యిటుల గడిచిపోదునేమొ!

చేతనములు జడములు విల ప్రాతక్రొత్త మార్పులేల!
జగతిగొడవలేలనాకు! జడుడనై తి వినువరించి
ఈ విషాద విరహగీతి వింకఁ బాడలేను స్వామి!
నిన్ను నీలా గలుపుకొనుము' నన్నుఁ గ్రొత్తవానిఁజేయి

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె! అదియునంతె! యెన్నటికిని యింతమగునొ!

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి.
పగలు వెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు.
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత, వంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతి, జరగు దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననే మొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగులు సమయమెపుడు?
నీదుశక్తి ప్రొద్దుగుంకు నీదుశక్తి తెల్లవారు

భాస్కరుడెపు డుదయమొందు? పద్మ మెపుడు వికసమొందు?
చందమామ నిండుకిరణ జగతినిండు టెన్నడౌనొ?
అన్ని మఱచిపోతి స్వామి అంతచిత్త భ్రమణమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి దాసుడయితిని

మ్రొక్కిపోయె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్నుగొంచు వెదకుటతొ నిన్ని వేళలు దెచ్చుకొంటి
ఏలనింక రావు? ఇంకనేల ముందువెనుక,
నాతునమున నీకనేమి కలుపుగలదొ తెలుపరాద?

మనసు మాటవారనంచు మదిని భ్రమలు గలవా యేమొ
బాలనూర్పి వడకునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలవదగునా?
ఇంకదూర యొచ్చితిగద యింక నిన్ను చేరెదనుమ.

చిన్నితనము నుండి నేను

చిన్నితనమునుండి నేను చెలగి దాస్యవృత్తినుంటి
దాసుగ నను సంభవయ్య దయదలచకు సుంతయైన

మందిరమును నూడ్చుమన్న మనసులొంగ శుద్ధిజేతు
కంచపాత్ర యుద్దరిణుల సంకిలమును దొలగజేతు
కరగి కోటిసూర్యప్రభల కౌస్తుభమును దుడువజాల
పాదుకలను దుడుపుమన్న భక్తిమీర దుడుతునెపుడు।

ఆలయమును దుడువుమన్న యరవిమానములోన దుడుతు
తిరుమణి తిరుచూర్ణములతొ సుందరముగ నలరజేతు
మణిమాలావు స్వర్ణరత్న మణికిరీటమును స్పృశించ
వీలిచెమటలు గారునటుల విరుల చామరము విసరెద।

భోగపాత్రలన్ని ద్రోమి పూర్ణకుంభముల నమర్చి
అర్చకులకు వినయుడనయి యన్నిపనులు జేయువాడ
మధురస ఘృత మిశ్రభక్ష్య మహితస్థాలి జూడజాల
పాదపాద్య సలిలములను పరుగులెత్తి యందజేతు।

మల్లె జాజి చంపకముల మాలగ్రుచ్చి తెచ్చివేతు
దేవతులసి బిల్వదళము తెచ్చిభక్తి మ్రొక్కులిడుదు
మహిమచిందు పై జయంతి మాలమెడను వేయజాల
విరిపువ్వులను వినరి భక్తి విహ్వలుడనయి యుండగలను

దాస్యభక్తు రగుదుస్వామి దాస్యవృత్తి దెలియు నాకు
దామదనయి సేవజేతు దయదలపకు నాజ్ఞలిమ్ము
నాదు మనసు తెల్లదనము పవనవలవి దెలియునీకు
కయనుదలధి కరుణాభియుడు దాసులందు దాసుగ నను

అఱచి యఃఅచి పలుకలేను !

అఱచి యఱచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను దెలిపెదవిక,

ఆటుపోటు అలంవోలె ఆర్తవిభుడ, యని బిలిచిన
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచగులవా,
అందులకిటు మౌనముగను సుందరముగ దెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోలను కదలనేటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని బిలిచితిగద,
దరికిరావా నాయఃఅపుడు దయగలుగదు వినియుగూడ
మూగివోలె బలుకులేక మూగసైగ జేసెదవిక
ఉదయపవన వీచికలా ఊగి మనము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక లేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను దెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకాఅరయు రోదనముల దెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ వలిచెదనిక
మౌని లోకరీతి నాడిలి మౌనముద్ర దాల్చినటుల,

నరసశక్తి భావకుడను వినవదేల స్వామి! నాకు
ఎడయిు నొక్క సుదినమందు నేకమగుదు విన్నుబొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదినిమున వేమనియెదు? అలుకభావ మేటులగునా,

ఓరిమి బహు దూరమేగె

ఓరిమి బహుదూరమేగె ఓపిక యికలేదు నాకు
చంచలమయిపోయె మనసు చలిత కదలి తరగలవలె

గిరిశిఖరమునుండి దూకు ఝరణివలెను దూకుచుంటి
చెదిరిపోదు శిలనుదాకి చెలగి వేయిధారలవగ
నిలువలేనుమఱి నను నిలువకు నిలుమనుచు తిరిగిచూచి
విభునికొఱకు వేగుచుంటి వేయివేలు కణములవగ

ఆకసమున మేఘమువలె నడుగుచుంటి పరువులెత్తి
స్థిరములేక వేగుచుంటి చివరకు నిక వేగుదునా,
ఆగుమనుచు నాపకు నను ఆగనింక క్షణమునిలిచి
తిరిగితిరిగి నేలవ్రాలి యింగిపోదు కరిగిపోదు

ఉల్కవలెను రాలుచుంటి నుర్విపైని నింగినుండి
అస్థిరతను గోలుపోయి యసదు మాయమైన యటుల
పతనమగుదునని యాక నను భయముపెట్టి పలుకబోకు
పతనమగుచె నాగమనము ననులేవు లోకమందు

నాదుదారి నేనడచెద నను నిలపకు నడ్డునిలిచి
సందియముల వలదునాదు కందినదిటు నాదుగీత
నావిరహము, నావలపులు నాదుబాధ యెటుల దెలియు?
మౌనివాయె నీవుగుహల మాటలేని మూగివాయె

ఆత్మగనుదు హితవుచెప్పి యరసిబాధ సేయబోకు
కరుణగాధ ఊదినాదు కఱుగవేమి సుంతయైన
చంచలమయి నుడులు తిరిగి చలితకదలి తరగలవలె
మనసయినది వేదనలతొ మఱి నీవిక బొమ్మవాయె

భవసముద్ర విహారలేను!

భవసముద్ర మీదలేను భువనబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖపీడ లడుగు దెంచి చుట్టివేయ
సుఖము దూరముగను నిల్చి సుస్మితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడుచుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలుపెగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత,
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రగతి నగుపడకెటొ మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువంతకు బోతి
వెలుగుకిరణ మందుకొనగ వినుగులేక పయనమైతి
శాంత పర్ణకుటి యది యదె దల్లిగ మదిగోచరించు
నడచుచున్న కొలది జరిగి నను దూరము జేయుచుండు.

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులలిసెగాని దరికి జేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి జేరుచున్న కొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత నెందుకేల, యీ ప్రయాన మెందుకిటుల,
నరుడు బొందు నాశలవిల నరుడు భ్రమంచు నెందుకిటుల,
నరుని బిచ్చివానిజేసి నటుడు నలుపులీల యేమొ,
ఈ లీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు.

ఒకటి మనసు నూహాజేసి

ఒకటి మనసు నూహజేసి ఒకటిజేతు నెందుకిటుల?
దారినొకటి నడువదలచి దారి వేఱు నడతునేల?

రాత్రి నిదురబోవువేళ రహిమీర నిటుల దలతు
చీకటుండ నిదురలేచి క్రమముగను విధులదీర్చి
సంధ్యలోనె సదమలమతి జపముసేయ మదిదలంతు
నిశ్చయమది యెటులబోయె నిర్ణయమది జరుగదాయె?

స్నానమాచరించి వేగ జపముసేయ గూరుచుందు
మాల నేను త్రిప్పుచుండ మనసుయేవొ కలలుగనును
మాల చేత దిరుగుచుండు మంత్రమేదొ చదువుచుందు
మనసుమాత్ర మెటకొనేగి మలుపులందు దిరుగుచుండు.

పూలుదెచ్చి మాలగ్రుచ్చి పూజసేయ మదినిదలతు
పూలమాల గ్రుచ్చ నాకు పూనికేది తీరికేది?
మనసు తలపు నిజముకాదు, మాల గ్రుచ్చుటలు జరుగదు
మాల శేపు గ్రుత్తునంచు మదిని దృష్టి తెందుచుండు.

సంధ్యవేళ గుడికి వెడలి స్వామిదర్శనమును జేయ
కోవెలందు భక్తజనుల గూడియుండగను దలంతు
దేవళమున కేగనైతి, దేవునిగని గొలువనైతి
ఎటులమారె పగటితలపు? ఇంతలోనె యెంతమార్పు?

ఆదితప్పువాడ నేను అందువలన యిటుల నీవు
యాతనలను కలచి నన్ను నాపదలను ముంచితివు
నీవు నన్ను త్రోవకునికి నిజముదేమొ దెలిసికొంటి
మానవుడను స్వామి! నన్ను మన్నగలను దయదలపుము.

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధపరిమళములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఇంక నేల నీకు నాకు?

ఇంక నేల నీకు నాకు యీ జగడము రేపు మాపు?
ఇపుడె తేల్చివేసి తెపుమ, యేదొయొకటి నిర్ణయముగ.

నిన్నె నమ్మి నీకొఱకయి నిర్ధనముల కేగుదెంచి
బంధు మిత్ర జనులనొదిలి పరగదూర మొచ్చితినిటు
ఎవరులేరు, వనపథములు, ఇంకనైన గనవదు ప్రభు.
నమ్మువారి నొవ్వజేయ నవ్వులాట కాద నీకు?

జగతి సర్వసుఖము లొదలి జాగ్రుతిసలు మాయ దెలిసి
సర్వబంధములను త్రుంచి సరగున నిటు వచ్చితేను
దీననిధి, నిదురమాని నీకొఱకయి మేలుకొంటి
మోసగింపనేల స్వామి? మొఱలు నాదు వినగరావె?

కలవటంచు లేవటంచు కలగిజనులు బలుకుచుండ్రు
కలవొ, లేవొ, నీకయి ధారా కలకలంబొందె నాహృదయము.
కలవటంచు తలపులోనె కలిగియుంటి దీనుడనయి
ఉన్న నొక్కసారి వచ్చి నన్నుగ గనబడుచుపోవ?

భక్తజనులు వెతలనంద బరగ నంతసింతువేల?
నాకుమాత్ర మిది గనుగొన నవ్వులాట గోచరించు.
నీకుమాత్ర మిద్ది తగున? నీదు మోము చిన్నబోద?
నా కొఱకు కాదుస్వామి, నీకొఱకయి నన్ను బ్రోవు.

అంతకోట్లు యెన్నొ నీదు నాట్యలందు మెలగుచుండ
జీవకోటియంత నీదు భావములను ననుసరించు
వేడుకాడ పరమఅణువును నిన్నె గోరు భక్తుడగద.
వాదులేల పతపాలించి నన్ను జేప్పు సత్యమిందు.

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెంగి హర్ష శోకములతో జలధిసీదు లెన్నినాళ్లు,

తావుపూచి రేకవిరిసి పులకరించు నాడు మదిని
తావిరూపు నన్నుచేరి తనువు పరిమళించు వేళ,
క్షణము నిలిచి తనులుతలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు.

నింగిపీలి మేఘమువలె నిలిచి తిరుగు నా ప్రభుకున
హృదయపీఠి మెఱపు మెఱసి సదయహృదయ దర్శనవిక
తనుడు రెఱచి జూచునరికి తనుమరుగయి దాగెదవెటో
కంటినీటి శోకములను గరిగి భూమి దడుపుచుండు

శరమిరూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామలవయి నింగి నాట్యమాడెదుగద
నాపుతేరి సేదదీర్చి దయనుతలప వెందులేక,
మాతమంతి నలపుతోని మగధిప్రణయతు మెందులకిక,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు దోవ నాడు
వీతరూపు దాల్చినన్ను వీత వెందులేక స్వామి,
దారికాచి యెదురునిలిచి దయమతలప వెరతులకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను దెలిసికొంటి తగవులేదు నీకు నాకు
నీవు నేను నేను నీవు అనుకొనుటయె నాదు తప్పు
తగ్గుచుండు మనసు నిన్ను నారుబయట జూతదగున,
వలయందుమన్న నిన్ను కంటితోడ జూతదగున,
చేతలెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు కరములొంచి,

సారహీనమైన జగతి !

సారహీనమైన జగతి శరణముగను బ్రదుకలేను
తగవులేని జీవిలేదు। తరచిచూడ లోకమందు

ఒకరి జోలి తగవులేక నానరగ తృణములను మేయు
లేడిఁ జూచి వేటగాడు వాడిబాణమేసి గూల్చు
మృగము గాఢ వేదనంతొ మృతినిజెందు ననువులాదితి
విషకలుషిత ఘటనలివిల విస్మయమగు నాకుఁజూడ

నరుని జోలిపోలిలేక నదుల జలల నీదులాడు
మత్స్యములను చంపబూని మనిషి గాలమేసి బట్టి
విడిచి నీరు మీనమదలి విరహిణివలె తల్లడిల్లు
కరుణహీనమైన నరుని కార్యమేమి మెచ్చలేను।

నింగి నెగిరి తరులప్రాలు రంగురంగు పక్షులగని
పెంచి నరుడు వలనుబన్ని సంచలింప నేలగూల్చు
పోతు పెంటి పక్షులందు బొసగ నాకలి నేలగూలు
కఠినమైన కసాయితనపు కర్మ మనిషి కల్పె నెటుల?

బుద్ధిలేని జీవరాశి వృత్తికథ లటుండనిమ్ము
వికసిత నవజ్యోతులున్న విమలజీవు లిటుల యేల?
తినుట దాసుకాదు నోరుల తినగజేయవలయు నరుడు
తిని తిరుగుటకాదు — జ్ఞాన తీరములకు జేరవలయు।

నీతియేమొ యిలను? దైవనీతియేమొ బోధపడదు
తెలియని లిపి భాషవలె తేటపడదు నామనసుకు?
అసలు జ్ఞాన హీనుడనుటి అరయలేను నిజవిషయము
చూడలేక శాంతిస్వామి! జూడు నిజము నిజము కాదొ।

ఆటలాడుత బొమ్మవలెను !

ఆటలాడు బొమ్మవలెను ఆడలేను స్వామి నేను
మమత నిచ్చి మనసు నిచ్చి మనిషినేల చేసితివిటు;

అఖిలమైన విశ్వమంత అందచందమంద్రు బుధులు
ఆ పలుకుల విశ్వసింప వలవిగాదు నాకుజూడ
లోకమంత వేదనలతో వికలమయి కృశింపగాంచి
జగతి వేదనలను గాంచి విగత మొందె నాదు వ్యథలు;

అందమైన పృథివిలోను సుందరమని పలుకుచుంద్రు
అట్టిమాట చెవినియొగ్గి యరసిజూడ వికృతమగును
మృత్యుభయము నిత్యమిలను సత్యముగను గాంచుచుంటి
సృష్టివికృతమును గాంచి చేష్ట నాదు మఱచిపోతి

విశ్వమంత సత్యమంచు విబుధులు పలుకుచుండ వింటి
వారిపలుకు విశ్వసింప వలనుపడదు సత్యమంచు
సత్యరహిత జగతియందు సారమంత జూచుచుంటి
విలవిలమను జగతిగాంచి విలయమొందె నాదు స్వేచ్ఛ

మాటపలుకులేని తరువు మధురజన్మ నెత్తనైతి
చలనరహిత శిలవ వలెను శిలనయిపడి యుండనైతి
బుద్ధివివేకములులేని పొసగ పశువుగాకపోతి
నరునిజన్మ మెత్తిజగతి కరుణగనగ వలసివచ్చె

మరలజన్మ మెత్తజేసి మానవునిగ జేయకు నను
శిలను జేయు లేద నన్ను జెట్టుగాను పుట్టనిమ్ము
అరయ సుఖములిమ్మనుచును ఆశ్రయింపలేను స్వామి
శోకదృశ్యములను జగతి జూడజాల పరమపురుష

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యధనుజేయ। వాంఛలడిగి క్రుంగదీయ,
విలువకుంద నన్ను ధరను నీటబాదిసేసి గలుపు।

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి।
చుక్కలందు చంద్రునివలె వెలుగ నాకు రక్తి లేదు।
దివ్యకిరణ మండలమున దీప్తనవగ రక్తి లేదు।
నన్నుధరణి జన్మనీక నాదు బాపు మాపివేయి।

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును?
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు।
కన్నుమిన్ను గానకుండ కఠినమనను నయ్యెదవిక,
మొరటికొత్తు భ్రష్టతనయి మోముత్రావ జనులునవ్వ।

లోకనాథ। తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము అందగలన? నీవరముల తీవసంది?
వరములేల విశ్వభర్త। వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి। గలిగినమది యనుభవముల
బొందుచుంటి కావున నిటు వేడుచుంటి యెదురునిలిచి
వరములొద్దు। కోర్కెలొద్దు వరుసలెన్నో కలువటోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్కు

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవనిధులుగ స్వీకరింపు

784
DUR మంగళం

జగతియందు నిలుపనేల?

జగతియందు నిలుపనేల? జగతి రతుని జేయనేల?
జడుడనయితి వేమని నను జాలిదలపనేల స్వామీ?

చంద్రకాంతి సుధలనుండి చిందువుగను నను సృజించి
చివురుటాకు కొనలనుండి తివిరి భూమి ద్రోతువేల?
పుడమి ధూళిలోన గలిసి బుగ్గియైన బ్రతుకు జూచి
కలుషమైతి వేమని నను కరుణలేక దూరదగునే?

నవ వసంత శోభలోన సస్యకాంతి నింపనేల?
చివురు లిచ్చి పూవు లిచ్చి సిరివలె నను చేయనేల?
మట్టల శిరం శిరముకేసి మసనుసంత గాయపరచి
మోడునైతి వేమని నను మోసగింపనేల స్వామీ?

నవ వసంత మధురవేళ సస్య శుభద స్వరము నిచ్చి
'కుహూ కుహూ' మని నీ పదముల కొంత భజియింపజేసి
మరల కంఠ మపహరించి మౌన ముద్రవేసి 'నన్ను
మూగనైతి' వేమనుచును మూర్ఖు జేయనేల స్వామీ?

ఉదయ సంధ్యకాంతి నిచ్చి యున్నతమగు సిరుల నిచ్చి
విశ్వమంత క్రొత్తకాంతి వెల్లివిరియ నటులజేసి
కాంతిరేఖ లపహరించి కాటుకలుపు రూపుజేసి
చీకటైతి వేమని యిటు చీటిపోటి మాటలేల?

నీ పదముల నాశ్రయించి నిన్ను నమ్ము భక్తజనుడ
నేను కొందు పరిహాసితము నీదె యనుచు నే నలిగెద.
భక్తుల కిల వెతల నిచ్చి పరిహసింప స్వామివంచు
లోకమంత చాటి నీకు లోకనింద గలుగజేతు.

పాట పాడి తెలుపుచుంటి

పాట పాడి తెలుపుచుంటి పదము పాడి తెలుపు చుంటి
కథగ తెలుపుచుంటి నాదు కథను తేటతెల్లముగను

'ఇదిగో నేను' 'ఇది కథ యని' యింపు గూర్చ వివరముగను
పాట కూర్చి రాగములతో పదము పాడి తెలుపుచుంటి
చిత్తగింపు మనుచు నీకు వృత్తములతో తెలుపుచుంటి
ఇంక నీకు నచ్చునటుల యెటుల తెలియజేయ గలను?

ఉఱుము ఉఱుము మేఘమువలె మెఱిసి యుఱిమి పలుకుచుంటి
కోకిలవలె కొమ్మమీద కూరుచుండి పాడుచుంటి
చిలుకవలెను పలుకు పలికి చిత్రముగను చెప్పుచుంటి
భ్రమరమువలె తూలి సోలి పదమువోలె పాడుచుంటి

పూవువోలె నా హృదయము పూచినదని తెలుపుచుంటి
తావి పీల్చి చేదరింప తగినవాడ వీవనంటి
తీగవలెను నా హృదయము సాగినదని తెలుపుచుంటి
కొమ్మకువలె నిన్నుజేరి గ్రుచ్చి కౌగిలింతునంటి

నాదు చింతలేమి లేవు నాదు కోర్కెలేమి లేవు
లోకరీతి నీతులన్ని లుప్తమయ్యె మాయమాయె
నిన్ను దలచి మాటలాడ నింగి చుక్కలన్ని దొరలు
మాటలాడ జనులతోడ మాట పెగల దెందుచేత?

కరుణజూపు ఒక్కమాట గాలి మాటలిన్ని యేల?
నీవె నాకు సర్వమిలను నిన్ను జేర నొకటె కోర్కె
పాటలోని మాటలోని పదములోని మర్మమిదియె
చిత్తగింపు నాదు మొరలు శీఘ్రముగను దీవెనిమ్ము

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు విందు నెమ్మోగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుంట
శశి వికాస పూర్ణబింబ చారుజ్యోతి జూపవు గద
విరియ చంద్రు హీనకాంతి విరియు రేఖలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిక్కముగను తపనజేసి
వన్య నృత్య వర్తి యగు ధన్యకేకి వలెను నుంటి
జల సమృద్ధ స్వచ్ఛ నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి నరళ మేఘమేల స్వామి?

నీదు చిత్ర నక్షత్రములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లాంఛన వస్త్రధురి జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు?

కోటి మదనతేజ నీదు గుణములు బిటు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదుర జూచుచుంటి
మోహన మృదు దివ్య మధుర మురళి పాట పాడవేమి?
వరగ విమున సుఖము లొసుగు పల్లెపాట లేల స్వామి?

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు?
మర్త్యతలపి గమ్యములను మాయ లెన్నొ చేతువేల?
నిన్ను వీడ నీదు చరణ నిత్య భక్తి వదలజాల
నీదు మనసు కలుగు వఱకు నిన్నె మదిని దలచుచుందు

క్షణమైన జగతి నిలువదేల?

క్షణము జగతి నిలువదేల? సకలమేల భ్రమణమొందు?
రాత్రిపవలు దినములేల, రయములరుగు లోకనాథ.

విశ్వమందు నణువణువును వికృతముగ మార్పునొందు
పుట్టుచుండు నిలుచుక్షణము గిట్టు మరల బుట్టుచుండు.
కాలచక్రమేల ఁ టుల కళ్లెమున్న గుఱ్ఱమువలె
అడుగువేసి పరుగులెత్తు అదుపునాజ్ఞ లేవరివాకద.

జగతివస్తుజాలమంత జరుగు క్షణము రంగు మార్పు
గడ్డకట్టు నిలుచుక్షణము కాలువ వలెపరుగులెత్తు.
ప్రతిమవోలె రూపుదాల్చు ప్రేతమువలె దశనుమార్చు
సృష్టియెవని చిత్రరచనొ? చిత్రమైన కల్పనగద.

నవవసంత ఋతువునిచ్చి నవమధువుల చిందుటేల?
శిశిర ఋతువునిచ్చి మరల శిథిలపరచు టెందులకిటు?
క్రొత్త జేసి సృష్టినంత కులుకుటెవరి చతుర కర్మ.
అఖిలన్ని గాలజేసి యలరుటెవరి చతురవిద్య?

ప్రతినిమిషము నూత్నసృష్టి. ప్రతినిమిషము నూత్నకళలు
ప్రతిక్షణమును విలయగతులు. ప్రతిక్షణమును క్షీణదశలు.
తెరలు పడును. తెరలులేగు. తీర్పునటుల జరిగిపోవు.
రంగమంచి విశ్వమంత. రమ్య నాట్యశాల యేమొ.

అల్పబుద్ధి న దిస్వామి. అర్థమవదు జగతిమాయ.
వెలుగులందు చీకటుండు. వెలుగులుండు చీకటుండు.
మంచిచెడులు కలిసిమెలిసి యుచితముగ నాట్యమాడు.
శివపార్వతి వేషనటన. చిత్రమింక కథ ముగింపు.

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు? అంతియేన నీ మన్ననము?
ఇదియువింతె। అదియునంతె। యెన్నటికిది యంతమగునో।

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి।
పగలు వెనుక రాత్రి జరుగు వరగ రాత్రి వెనుక పగలు।
ఇటుల గడచిపోవుచుండె నెన్నో వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? వంతమాన్ప నెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతిఁ జరగు చుందునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమనుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల సమయమెపుడు?
నీదుశక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదుశక్తిఁ దెల్లవారు

భాస్కరుడెపు డుదయమొందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ విందుతెరలు జగతివిందు చేసవచ్చెమో?
అన్ని మఱచిపోతి స్వామి అంత త్వ భవ తమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాటలయితిని

మ్రొక్కితోమె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్నుగొందు వెదనలతో నిన్నువెతకి వెచ్చుకొంటి
ఏలశింత కానరావు? ఇంకనేల ముందువెనుక?
నాతునమున నీకనేమి వలపుగలదో వెలువరాద?

మనసు మారువాడనంచు మదిని భ్రమలు గలవాయెనో
వాలునూర్పు వలదునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు సేయుదాను నీవిటు మరి దలపదగున?
ఇంతదూర మొచ్చితిగద యింక నిన్ను వీడెదనుమ।

కఠిన మనసు వాడవంచు !

కఠినమనసు వాడవంచు కఠినములను బలికితెన్నొ ।
కఠినుడవని నిందసేయ కఠినుడ నిటులైతి స్వామి ।

పూవుకన్న మెత్తనైన పూర్ణ పురుష నినుదలంచి
కఠిన శిలగ నిలిపి నిన్నుఁ గరగి పూజసేయ దగున ?
ఔను। నీవరెటుల వచ్చి యరసి మదిని పులకరింతు?
స్ఫటికఁదెచ్చి పూజసేయ పాలరాతి నైతినేమొ ।

వెన్నకన్న తెల్లనైన మిన్ననైన నిన్నుఁ దలచి
నల్లమట్టి ముద్దబెట్టి నవసగముల నీయదగున ?
ఇంత వలపుజేసిన మదిచింతలెటులఁ బాపగలవు?
నల్లమట్టి ముద్దవలెను నాదు మనసు మారెనేమొ

ఉభయసంధ్య కాంతులలరి ప్రభలుచిందు నిన్నుదలచి
పత్రమువయి నీదురూపు చిత్రముగను వ్రాయదగున?
ఎంత తప్పు। ఔను స్వామి యెటుల బరిహరించెదవిక ?
మాసిపోవు రంగులవలె మదినిరంగు మారెనేమొ

కోటి కోటి నామములతొ బులుకు నిన్ను మదిదలంచి
ఒక్క నామమును జపించి యొంటి ప్రతిమ నిలువదగున?
ఇంతజరుగ నీవువచ్చి యెటుల వరము లొసగెదవిక ?
ఒంటి నామమును దలంప నొంటివాడనైతినేమొ

కఠిన మనసు నీవుకావు కనికరించు స్వామి నన్ను
కఠినమనసు నాదె స్వామి కావిపనులు చేసితెన్నొ
భవబంధము లన్నిద్రుంపి భవజలధిని దాటజేయి
వికృతమగు నా మనసుకు విమలదివ్య శోభ మొసగు

కాగలదేదో కాకపోదు !

కాగలదేదో కాకపోదు రాగలదేదో రాకపోదు
ఇంత చింతమేలస్వామి యిలను వేల్పు నీవెకాదె?

జన్మ దుఃఖమని రంపుచు జడధర తీని చూపుగాల్ప
నే గలనని యనుచు నాతో నిలిచితీర మాడెదవిక
దాపుకొచ్చి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిద్రిప్పి మోముద్రిప్పి చరచర యెటో వెడలెదు గద

లోకకర్మ జలధియందు వికలుతనయి నే తపింప
'తరణి యిదిగో' 'దరులు యివిగో' 'దరిని జేర్తు' నని బలికెదు
నిజమిదికద యనితలంచి నీ కౌగిలికరము జాప
'ఇటు లెరమ్మ' 'రమ్మ' టంచు నిష్ఠ జారిపోయెదవెటో

'వ్రతము మాయ' యనుచునేను వ్యర్థచింత నందియుండ
'భయములేదు 'నే' నటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనితలచి నీదు సారస పదముల భరింప
పాదుకలిటు యుండుమ్మాదిని పదము లెపుడొ మాయమగును

దారితప్పి బాటమరచి దైన్యమునను నే కృశింప
పథికుడిగను కలిసి నన్ను 'పథము జేర్తు' నని బలికెదు
కొంత దూరమేచ్చి నాతో 'పంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకె వత్తు

మాలనిడగ విచ్చుచుంటి మదిని ప్రేమ వెల్లువగ
స్వీకరింపు లేదయింత చింపి తునిచి ధూళిగలుపు
అంతకాని యుంతు లేని యలసటందు జేయబోతు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్మ

ఏదో తెలియని రూపమంతో!

ఏదో తెలియని రూపములో నా మదిలో మెఱసెదవేలా!
ఏవో తెలియని పలుకులలో నా హృదిలో పలికెదవేలా!

ఒక భావమునూ హృదిలో నిలిపి – యూయలనూగెదవేలా!
క్షణమా భావము నిలువదగయె – చంచలమొందు నదేలా!
శ్రుతియొక్కటేదో మనసున మీటి – గీతిని పాడెదవేలా?
శ్రుతి రాగములా త్రుటిలో లయమై – శోకమునింపెదవేలా!

ఒక రూపమునూ మదిలో నిలిపి – యోరిమి గొందుదునేలా!
రూప మరూపమై మఱునిముసములో – రోదన వింపుదునేలా!
ఒక శబ్దములో నీవున్నావని – యొనరగ బలుకుదు నేలా!
క్షణమా శబ్దము నర్థరహితమై – సారహీనమగుటేలా!

ఒక చిత్రములో నీవున్నావని యొప్పుగ నమ్ముదునేలా!
చిత్రము మాసిన విధమున నాలో చిత్తవికల మదియేలా
ఒక మంత్రములో నీవున్నావని తూలలాడుదు నదేలా!
మరు నిముసములో మంత్రము తంత్రమై మది రోదింతునదేలా!

ఒక శిల్పములో నీవున్నావని యోచనో యందున దేలా!
త్రుటిలో కల్పన గాలిమేడవలె కూలిపోవుటది యేలా!
ఒక నామములో నీవున్నావని యొప్పుగ బలుక్కుదు నేలా!
చిత్త స్థిరత్వము నస్థిరభావమై చెరిగిపోవుటద యేలా!

చంచలుడను నే నస్థిరభావుడ చపల చిత్తుడను స్వామీ
ముక్తి నిత్యమని మోక్షమువ్వమని మ్రొక్కుటలేదో స్వామీ
నిర్మలమగు నీ వెలుగుల కెదురుగ పలిచెరు భాగ్యము నిమ్మా
చంచలమౌ నా జడిమను మాన్పి యచంచల ధ్యానము నిమ్మా

అరచి యరచి పలుకలేను !

అరచి యరచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను దెలిపెదనిక,

ఆటుపోటు అంబువోలె ఆత్మవిభుఁడ, యారి బిలిచితి
నా మాటలు వినఁగరావా, వినియుఁగూడ మఱచెదవా,
అందులకిటు మౌనముగను సుందరముగ దెలియఁజేతు
అరుణపుష్ప హిమబిందువు జారిపోవను కదలునటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని బిలిచితిగద,
దరికిరావా నా యెడపుడు దయగలుగదు వినియుగూడ
మూగవోలె బలుకలేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలా ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పిద్దకేక వేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను దెలియఁజేతు
మధువసంత వాటియందు మధుకరములు బాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో వీకొఅరయు రోదనముల దెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ పిలిచెదనిక
మౌని లోకరీతి నాదలి మౌనముద్ర దాల్చినటుల,

నరనరక్తి భావఝరను విరసమేల స్వామి, నాకా
ఎడము నాకా సుదినమందు నేకమగుదు నిన్నుఁజెంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదిగిమున నేమనియెదు అలుకభావ మేటికగునా,

నీవు నేను నొకటిగాద!

నీవు నేను నొకటిగాద నీది నాది యొకటిగాద,
ఎందు కిటుల వేఱుబాటు, ఏలయిటుల పొందుబాటు ।

కలిసిమెలిసి యుంటిమిగద కరిగిన గత దినములందు
ఎందుకిటుల వేఱుబఱచి కందునటుల జేసితివిటు,
నాదుసొత్తు నీదికాద, నీదుసొత్తు నాది కాద,
ఏదొయిచ్చి వెతల నడిపి యిటు దయమట నీకుదగున,

కోటి కోటి కిరణములలొ గూడి యొక్కటిగను నుంటి
నీ యనంత దివ్యప్రభల నిత్యముగను నణగియుంటి
విగిచి నన్ను నొక్కక్షణము వేఱుదారి బట్టలేదె
ఎందుకిటుల విసరిపైచి యీసడింతువేల స్వామి ।

నీతొ నేను కలిసియుండ నిత్యముగను కోరుచుందు
ఎదియొసంగ నది గ్రహింతు నెటనునుంచ నచటయుందు
అమ్ముకొనుము నెవరికైన నచటజేతు దాస్యవృత్తి
నీదు యాజ్ఞ శిరముదాల్తు నీకయి యిదె సర్వమిత్తు

వేఱుబాటు చేసితివు విలువయేమి హెచ్చెస్వామి,
ఇంతెనీదు కర్మమనుచు నిల్లువెడలనంపితివిటు
ఇట్టి భాగమేలస్వామి, ఇట్టి స్వామ్య మేల నాకు,
నీవ గొనుము సర్వములను నీదు పంచనుండి బ్రదికెద

వేరు పరుపబోకు నన్ను వేయిపనులు జెప్పు చేతు
దరిని దాపుజేరి నీదు దానునివలె సేవజేతు
ఇంత తప్పు దెంచవేమి, యెందుకింత కఠినశిక్ష,
తప్పునొప్పు నరుగనింక దయదలపగ వేగరమ్మ

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుధలు రేపి కలయుచేల,
పాడుబడిన కొలనులోని యలల నేల కదిపెద విటు,

ఆకురాలు శిశిరమువలె నా కలలిష్ట నేత్యజించి
మోడువలెను నా నిలిచిన మోదశూన్య జీవితమున
మఱల చిగురుటాకు తొడ మమతల మాలికలజేసి
నవ వసంత రాగములను నా మది పులకించుచేల,

చీకటివలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతజేయు నాదుమదికి
మఱల చంద్రరేఖ జూపి మనసు తలపు మార్తువేల,
వెన్నెలలతొ నా మనసును వన్నెదేల చిలికెద విటు,

ప్రేమసుధార లింకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినుడుగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
ప్రేమసుధార లందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్తువేల,

అంతులేని మార్గమందు నాళశేణి పథికుడనయి
నీదు నామమును స్మరించి నిర్మలముగ బోవుచుండ
తీరములను గలుగజేసి ద్వీపములను సృజనజేసి
తీయని సుఖములను నిచ్చి దీప్తినేల నిచ్చెదివు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
సాధనమున విశదకేళు బాధ గల్గునేమొ నీకు,
శూర్త మోదములను చిలికి యాశలేల జూపెద విటు,
నిప్పుతెర దారిజూపు నీకయి క్రమశెంది తిటుల,

నాదు బాట నడువవేల ?

నాదుబాట నడువవేల? నాదు పలుకు నమ్మవేల?
నీదుబాట విడువవు గద నీదు నమ్మకములు నీవి

కావులేల? మాలలేల? పూజలేల తిలకంబిడి
నాదు మాట విశ్వసించి నాదు యాజ్ఞ నడువవుగద
చపలుడవని నన్నెంచి విడిచి చయ్యన తప్పుగొలువ బోతి
పుణ్య పురుషు జూచినావ? పురుషోత్తము తెలుప గలవు?

భజనలేల? పాటలేల? పరవశమున ధ్యానమేల?
రాగమేల? తాళమేల? తీగెమీటుటేలనంటి?
నన్నుదూరముంచు మమత నటన లెన్నొ నలిపితివిగ
ఫలితమేమి చేసిన పని? ఫల రసముల నెటుల గలవు?

లోక విషయ వాంఛలన్ని వికటముగను ద్రోయనేల?
సుఖముగలదు జగతి దాని సరసనంటి నడువమంటి
విషయ వాంఛ వర్జనంచు విశ్రుతముల నాదితెన్నొ
నీదు పంతములు గెలిచెను విధుల నెన్ని త్రోసితివట

నీవు నిన్ను జూచుకొనుము నీ శరీర మెటుల గలదొ
నీదు కంటిబాష్పధార నిండెకొలతు లటుల జూడు
నీదు కంటి కాటుకలతొ నీలిమబ్బు లెటులనయ్యె?
నే దెలిపిన బాట నడువు నీకు బ్రదుకు పూలబాట

"తేనెలొద్దు పూవులొద్దు తీయని విధులేవి లొద్దు
మాయలేది వలెవ నన్ను మాయ జేయుబోకు-నీదు
ప్రశస్త ఫలము లందుచుంటి పరమశాంతి నందుచుంటి
నాదుబాట నడచిబోదు నను పిలువకు నను పిలువకు"

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భువనబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బంధిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయసనైతి
అడుగడుగున దుఃఖమీచు లరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెంచు

నడుచుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలసిగాని యాతనలతొ యాత్ర ముగియదెందుచేత,
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియచేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటొ మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువంతు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయసనైతి
శాంత పర్ణ కుటి యది యదె దల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు।

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేయుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుచేత, యీ ప్రయాన లెందుకిటుల,
నరుడు బొందు వాకలవిల నరుడు భ్రమయుచుండు కిటుల,
నరుని విచ్చవావిచేసి నటుడు నలువులీల యేమొ,
ఈ లీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు।

శిల వలె నిల కదలవేమి?

శిలవలె నిల కదల వేమి? చిత్రమువలె పలుక వేమి?
మాటలేక కదలక నిటు మౌనముద్రలేల స్వామి?

భూముల నిను నడుగలేదె పురములం దిది గోరలేదు
పుడమిని గల సౌఖ్యరాశి పుణ్య ఫలము లడుగలేదు
ఒక్క-చేయి జాచితినిదె ఒక్క- వరము గోరితినిదె
నీదు చరణముల గలిగిన-పాదపీఠి జేయమంటి

చందమామ నిమ్మనుచును చందతార లిమ్మనుచును
నింగి నీలియందు తొలుకు నీలికాంతు లడుగలేదు
ఒక్క-పలుకు పలికితినిదె ఒక్క-దాన మడిగితినిదె
పూలమాల యందు నీదు పూవుగ నను నుంచమంటి

చక్రము నిను నడుగ లేదు శార్ఙ్గము నిను నడుగలేదు
భక్తుల హృది ధైర్యమిచ్చు పాంచజన్య మడుగలేదు
ఒక్క- నామమును జపించి యొక్క- చదువు చదివితినిదె
జయలుపెట్టు భక్తజనుల జయఘంటగ జేయమంటి

స్వర్గసుఖము లడుగలేదు స్వర్గఫలము వేడలేదు
యోగివరుల మౌనివరుల యోగవిద్య లడుగలేదు
ఒక్క-పూవు విసిరితినిదె ఒక్క-మాల వేసితినిదె
అభయ హస్తముద్ర యెదుట నిర్భయునిగ జేయమంటి

కామమేమిలేదు స్వామి కరుణ బ్రోవ వేడుచుంటి
సుఖము లడుగనేల? మరల దుఃఖమునకు బోవనేల?
సుఖము వలదు దుఃఖ మొలదు సుందరమగు నిన్నుదలచి
శరణమంటి చిత్తమందు దయ్యాన నను జేర్చుకొనుము

జ్యోతి నేల విడిచితివిటు ?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి విటు,
నంత వెలుగిడ్లేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇపుడు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంతనైన విశ్వవిభుని వంకలేక భజనసేయి।

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు మోటు పదమువోలె నేడుగలవు।
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల, కమలనాభు నాశ్రయింపు।

నాడు ఋషులు ప్రభుని దలచు నవకవనము తొరసు గలవు
అరయ నేడు పామరజన యశ్లీలము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లివి తెలిసెనుగద,
అహము నిన్ను వింతచేసె నహరహమును హరిభజింపు

సుఖములనఘ నాశమేల శుభనిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య నుదులనుండి దరికిరాక
వలనులడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి నమ్రతలను నాత్మబోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము।
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు।
సర్వలయుడు దరిగొని నిను సర్వమందు గలిపివేయు।

వెంటవత్తు నీ వెనుకనె!

వెంటవత్తు నీవెనుకనె వేయికల్పములు జరుగగ,
జంట విడువ నెపుడు నీదు వెంటనంటి యుండెదనిక,

నీడవలెను ఛాయవలెను నీవెనుకనె నీదుముందు
విన్న క్షణము విడువననుచు నిశ్చయముగ బలుకుచుంటి,
ఇట్టి స్నేహబంధనముల నింతవనుచు నీకు తెలియు
కొంగువలెను నంటియుండి చెంగువలెను ప్రేలుచుందు,

తల్లివెంట పాలుత్రాపు దరలివచ్చు పాపవలెను
నవ్వినవ్వి యేడ్చియేడ్చి నవ్వతోక్కత్స్న జారగొందు,
చంకనెక్కి కౌగలించి చక్కనైన మోముజూతు,
పదములబడి యడ్డునిలిచి కదలనీను నడుచునపుడు,

గ్రుడ్డువేలువదిన పక్షి కూసవలెను నడచివత్తు
తల్లిపైన నీడలెక్క మెల్లిగయొదిగుండె దెపుడు,
గింజ గింజ తిలిచినోటి జివ్వ నందు కొందువేగ
నీవెనుకనె నేనటిగెద, నీయడుగుల బడి నడచెద,

నీడనుగద నీదురూపు, ఊడవుగద నాతరువుకు,
నన్ను వేలుబలుచు తలపులెన్నడైన చేయబోకు,
నిన్ను మదిని మఱచిపోను, నిజముసామి ప్రతిన యిదిగో,
నీవులేక నేనులేను, నీవికాన లేఖనేను,

ఎన్నొ యెన్నొ జన్మలెత్తి యేను తుదకు నరుడనైతి
నందుగొందు దారులెన్నొ, నందియముల ప్రోవులన్ని,
మనసుమాట వినకడగను మర్మముగను దెలిపితినిటు
'కావు' లేక 'దూరు' విన్న కలకాలము నంటియుందు,

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమర్రి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆ గ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీథిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది మహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారు వ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధపరిమళములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

రచ్చకెక్కి నలుగురబడి

రచ్చకెక్కి నలుగురబడి రద్ది సేనె బడుచునుంటి।
గుట్టమీద కొలువుదీరి గుండ్రాయిగ నుంటివయ్యా।

నన్ను త్రోవ పెత్తుమనుచు నన్ను గరుణగావుమనుచు
లోకమునకు దాటి నేను శోకములలో దిరుగుచుంటి
లోకమంత నన్ను జూచి లోలుకనుచు బరిహసించు
నీవు రావు। కరుణరాదు। నీదు నిష్కృత్తినటుల।

నీదు నామ చింతనలతొ నిఖిలమంత మఱచిపోతి
అన్నపానరుచుల నన్ని అసలు మఱచిపోతినిగద
బంధుమిత్రులంత జేరి వెరగపిచ్చిదన్నా నవిరి
పట్టిచూడవేమి స్వామి। పరగనుననుచింతవంత।

నల్లరాయి శిలవటంచు నలుగురు నిను వారిపోయ
భక్తజనుల త్రోయు ప్రభుడ వహుభు యెదుర పలికితేగర
నినుగుఱించి పాడులాడ నిలుపవేమి? నాదు వెనుక
నిన్ను నిందసేయువారి నీవు రక్షసేయదగున?

"ఇన్ని యేండ్లనుండి నీవు ఇంతభక్తి నలిపితివిటు
ఒక్కసారి జూచితివా? యెవరనీదు స్వామి" నను
ఎటులతెప్పగలను స్వామి? ఏమనుదును నోటితోడ
ఒక్కసారి కనలదు ప్రభు। ఓసరి ప్రొక్కెదనిక।

నలుగురనిటు పెలసైతి। నలుగురనిటు హేళనైతి।
ఇటుల నినుగుఱించి యెన్ని యిక్కట్టులను దెబ్బకొంటి
కాదు, కాదు, ఇట్టిదంత కితీసముగు పరీక్షయేమొ।
శ్రీచరణములిటు నిలుపుము। చిత్తశుద్ధిమును జేతు।

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు,
అల్పబుద్ధినైన నేను వలసి యెటుల జూతు స్వామి?

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట, యణువులు పరమాణువులట,
పరమమైన యణువునందు పరవిదీప్తియుందు నంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను?

వనమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
వల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియిల్లు కదలలేను కొండకోన లెటుల బోదు?

కానిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తినిత్తువంట
దీపమునికి జూడజాల, దివ్యమహసు లెటుల జూతు?

భక్తి విలిపి సత్యమందు రక్తికెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లెచట? అయ్యో, అయ్యో, యెచటనేను?

అల్పులందు నల్పరప్రభు, ఘనులయందు ఘనుడనేను,
మనసునిల్పి నిన్నుజేరు మర్మమెఱుగు యుక్తిలేదు,
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి.

వందన మిదె పంతులయ్యా!

వందనమిదె పంతులయ్యా! వారధి విల దాట జేయి!
ఓనమాలు నేర్పుస్వామి! ఒకటి రెండు మూడు నేర్పు!

సత్యమేదో తెలియజేసి సత్యమైన జ్యోతిజూపి
సత్యదేవు నాశ్కతేరు సత్యపథము దివ్వెజూపు
వెత్రకుడిగా పంతులయ్యా తెరంజేసి యరంజేసి
మంచిచదువు చెప్పి నన్ను మంచి మనిషి జేయుస్వామి

పావనమగు యీ ధరిత్రి ప్రాణికోటి కంతటికిని
అలరి పీడ జేయకుండ నాజ్ఞలన్ని నేర్పునాకు
వరపవితల దల్లులవలె వరగనేను దలచునటుల
శుద్ధభావ సదయహృదయ సూక్ష్మములను బోధజేయి

పరధనముల పరసొత్తుల పాలునొందువాడగాక
ఉన్నదానితోడ తృప్తినొందునటుల పారమియ్యి
గుంటిఖలను దీయజేసి గురుబోధను జేయి నాకు
అశలనెడి కలుపుమొక్క లన్ని హృదిని దొలగజేయి

ప్రేమకరుణ భావములతో పెన్నిధియగు హృదయమిచ్చి
పరుల సుఖముకొఱకు నేను సర్వములను నొద్దునటుల
చింతకొయ్య వేసి నాకు భాగఫలము బోధజేయి
భారతమున కృష్ణునివలె భవ్యగీత బోధజేయి

అహము నేత్యజించునటుల యలచి తిట్టి కొట్టి తెలుపు
వినయబోధజేయి నాకు విశ్వమంత నేలుయింప
కాలాసేకులంటగట్టి కలచి తత్త్వబోధజేయి
మానవత్వ మర్మమంత మనసుబట్టి తీర్థమవగ

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
తెంగి హర్ష శోకములతొ అలరిసేదు ఎన్నినాళ్లు,

రూపుపూచి రేకవిరిసి పులకరించు నాడుమదిని
తావిరూపు నన్నుజేరి తనువు పరిమళించు వేళ,
క్షణము నిలిచి తనువుకలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు।

నింగివీధి మేఘమువలె నిలిచి తిరుగు నాట్రితమున
హృదయవీధి మెఱుపు మెఱసి నదయహృదయ దర్శనమిడ
కనులు తెఱచి జూచునరికి తనుమరుగయి దాగెదవటా
కంటినీటి శోకములను గరిగి భూమి దడుపుచుండు

శరమిరూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామునవలె నింగి నాట్యమాడెదుగద
నాపుతేరి చేదరిల్చి దయనుతలవ వెందుచేత,
మ్రాఁటివంటి నలపుతోని మగధిప్రణయ మెందులకిత,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు బోవు నాదు
నీతరూపు దాల్చినన్ను నీతవెందుకేల స్వామి,
దారికాచి యెదురునిలిచి దయమదలప వేతులకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగవుకేదు నీకు నాకు
నీవు వేఱు నేను వేఱు అనుకొనుటయె నాదు తప్పు
తగ్గుచుండు మనసు నిన్ను నారయుట జూతదగున,
వలయందుమున్న నిన్ను కంటితోడ జూతదగున,
నేలశెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు శరముతావి,

ఎన్నిమార్లు రమ్మనెదవు?

ఎన్నిమార్లు రమ్మనెదవే? ఎన్నిమార్లు పొమ్మనెదవు?
యాచకుడని నను దలంచి యాతనలను బెట్టదలదు

నిదురలేచి లేవగానె నీదు స్మరణజేయుచుంటి
నీదుచిత్ర పటముజేత నిన్ను ముందు జూచుచుంటి
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేయిజాచి యడుగుచుంటి
ఏది! నీదు కరుణ దాన మిచ్చి నన్ను గావరాద

మాలద్రిప్పి జపముజేసి మదిని నిన్ను భక్తిదలచి
అర్చనముల పూజజేసి యలరి కీర్తనల బలికితి
ఆత్మప్రదక్షిణము సలిపి యహరహమును నడుగుచుంటి
ఏది! నీదు కరుణరాదు! ఇంతసుంత రాల్పవుగద

సాయసంధ్య వేళలందు సరిగ నిలుతు కోవెలందు
మంగళమగు నీదుచరణ మధురగానములను విందు
మంత్ర పుష్పహారతులను మరి మరి తిలకించుచుందు
ఇంత పూజలందిగూడ ఏది? నన్ను బ్రోవవుగద

నిదురబోవు సమయమందు నిన్నె మదిని దలచుచుంటి
నిదురబోయి నపుడుగూడ నిన్నె కలవరించి పిలుతు
ఇంకనెప్పుడు నెటులయడిగి సంకటమును బాపమనను?
ఇంతలోని ప్రభురవంచ నిపుడెగాద నాకుదెలిసె

ఇన్నిసారు లడుగవలెన? యిన్నిమార్లు వేడవలెన?
నీవు దానమివ్వలేవు నీకు త్యాగశక్తి లేదు
ఇంక నన్ను దానమడుగు నిచ్చెదనిక ఉన్నదంత
అందుకొనుము చేయిజాచి యాత్మయిదిగొ స్వీకరింపు!

ఒక్క శపథ మూనితి నిదె

ఒక్క శపథ మూనితి నిదె ఒక్క వ్రతము పట్టితి నిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి అహరహమును నినుదలచుచు
శీతకాల మేఘమువలె శ్రమముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుములు నీ కొఱకయి యీ సొగయుట

అపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
విడినిరామములను ఎఱచి విసువులేక చింతనలతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు! నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చు తేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి విమలిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దివమునంత నీదుస్మరణ దీనతనయి సేయుచుందు

సజ్జనులతొ స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురవోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి!

జగతిలీల నీవె కాద?

జగతిలీల నీవెగాద, జగతివెలుగు నీవెగాద!
జగములోని చేతనజడ జాగృతంత నీవెగాన!

క్షణమునందు సుఖముగూర్చి నరనరీతి నవ్వుచుందు
నిముసమందె వేదనలతొ నిండుమదిని రుదనజేతు
హాస్యరుగన గీతిబాడి యభినయించు చెందులాటు,
సుఖము దుఃఖమనలు లేవొ, సూనృతములు కావొయేమొ,

అంతలోనె యాసలన్ని వంతబాడి నటులనుందు
అంతలోనె విఫలుదనయి యార్ణవముగ ఘోషచేతు
ఆశవిషాదముల గీతి నాలపించు చెందుల కిటు?
ఆశవిషాదములు నిజమ, అభినయముల మనసున కివి?

బంధుమిత్ర జనులతోడ బరవసింతు సౌఖ్యక్షణము
పరవశించి క్షణములోనె పరివేదన రూపుమార్తు
పారవశ్య వేదనలిటు పరిహసితమొ! నిజములొ మతి?
నాడుమదిని నలుముకున్న నలుపుతెలుపు ఫలితమేమొ?

చిత్రముగను జగమంతయు చిత్తమునకు దోచుచుందు
నిజమదేదొ, కలయదేదొ, నిలకడగను బోధపడదు
శాంతినిచ్చు పథ మదేదొ పరిగదారి తెలియలేక
నాటకమున నటునివోలె నలుదెసలను దిరుగుచుంటి

పుట్టుగ్రుడ్డి నేను స్వామి పుడమిరూపు తెలియలేను
శోక సుఖదజలధియందు గ్రుంకులు కలుపలేనుస్వామి
జగతి మాయజాలమందు విగతకల్మషుడను గాను
వెలుగుజూపి యూత మిచ్చి వేగ నన్ను గలుపుకొనుము

బ్రతుకువిరాది భ్రమలన్నరోసి

బ్రతుకుమీద భ్రమలనురోసి ప్రణతులిడితి మోకరించి
నీవె విభుడ ప్రభుడవంచు నిందు చునను కావుమంటి

చివురుటాకు రెమ్మలందు చిత్రముగను జూపుజూపి
దినములోనె వాసనుడిగి-ఠక్కు-లేక ధూళిగలియు
త్రుటిని గలుగు సౌఖ్యమునకు తూలిపోవనేల జగతి ?
సుమము రాలినటుల ధాళి సుప్తిజెంది వాడిపోదు

నవవసంత కాంతిలోన నవనవలతో చివురులొడుగు
శిశిరఋతువు తొంగిజూడ చివురులన్ని వందుబారు
ఒక వసంత శోభనమున కొనర కాలిగజ్జెతేల
ఆకుపండి రాలినటుల యటులనేను రాలిపోదు.

వసుధయందు కనులజూచు వస్తుజాలమంత యిలను
ముందొ వెనుకొ రేపొ మాపొ మూలముగను నాశమొందు
విశ్వరచన వింతకథలు వివరమేదొ బోధపడదు
సృష్టిగమన విలయము లీల దృష్టికంది బోధపడదు

సృజన నిజన మర్మములను సూక్ష్మముగను దెలిసికొంటి
సృజనకర్త బాలకుండు సృష్టియతని బొమ్మరిల్లు
అణువణువును జగతియంత యతనిచేతి యాటబొమ్మ
ఆదినంత కాలమాతి యులసి విసరి నేలగొట్టు

బాలకుతని పరిహసింపఁ బగ యదేల దేవదేవ
పాపలందు నవ్వునవ్వు పరమమిత్రుడవు నీవెకావ?
నన్ను నాదరింతువేని నాదు స్వామివంచు దలతు
వరగ నన్ను బ్రోవకున్న పాపమంతు బరిహసింతు

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచుటేల? విభునినింద జేయుటేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ బిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని బిలిచెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - ఇది చపలము వికృతమగును

లోకచింత నొదిలితినని లోలోన బిలిచెదవు నెపుడు
కోర్కెలపలు పెనుగులాట కూర్మి నిలుదదొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కదవిగ

ఎంతమంది మానవులతో నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ బలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులఘనను నొచ్చునటుల పరుషపదము లెన్నొబలికి
కంటనీరు గార్చునటుల కాలుచిచ్చు పెట్టెదవిల

చీమచిట్టుకుమని గట్టిన చిరపివేయు వెందుచేత?
పాముజూచి వెఱపునంది పాలిపోదు వెందుచేత?
పక్షిపైద్రవాలకుండ పరగ మంచె నెక్కి తినిల
ఇన్నియోర్వలుంచుకొనుచు విభునిజేర గోరదగున?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మవంచకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిముసమైన గొలువలేదు
కోరికలతో యాచనలతో కుందుచుంటి లోకమందు
నిందలాడ తప్పునాదె నిరోధించిరె శిక్ష విముక్త

ఎన్ని బాధలైనగాని !

ఎన్ని బాధలైనగాని యెన్ని యిడుమలైనగాని
నీకొఱకయి యెదురుచూతు, నిశ్చలమగు దీపమువలె,

తేనెటీగ యడవులన్ని తేనె కొఱకుఁ దిరుగునటుల
మధువుగ్రోలునంత వఱకు మధుపమెటుల శాంతి గొనదొ
నేను గూడ శాంతిగొనను, నిన్నుఁజూచునంత వఱకు
నిశ్చలముగ నిన్ను వెదకి నీపదముల నాశ్రయింతు

సరితవేగ జరుగుచుండు నొరిగితిరుగు మలుపులెన్నొ
దూరయాత్ర లెన్నొ సలిపి దుముకు తుదకు సాగరమున
సరితవోలె నేను గూడ సరగున పయనించి తుదకు
నీయనంత సంద్రమందు నేను చిన్ని తరగనౌదు

పూలతీవె కొమ్మబ్రాక పూవిలేచి లేచి పడును
తుదకు కొమ్మబ్రాకి గ్రుచ్చు తొడుగు మధురప్రేమ ముదుల
నేనుగూడ నిన్నుఁబొంద నిలిచి పడుచు నిన్నుఁ గ్రుచ్చి
మృదుకరములచేత నీదుమృదుపదముల ముదులవేతు.

సహజ మధుర కాంక్షలన్ని సత్యములయి జరిగితీరు
ఏది యెవరుకోరుదురిల యది జరుగును స్వామిదయను
నీదారేటా, యంతెగాని నిశ్చయముగ జరిగితీరు
కథకుమొదల దెటులగలదొ, కథకు తుదయు నటులయుండు.

నీపదముల యాశలన్ని నిలిపి నిన్నుఁ జూచుచుంటి
నామదిగల వలపు సుడులు వదలవోలె చెలగిలేచె
నీదుస్మరణ నా పెదవుల నిరతము పలికెడి పలుకులు
విశ్వవిభుత, కవికరించి వేదనలను బరిహరింపు.

బి ల య

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యధనుజేయ, వాంఛలడిగి భ్రుంగదీయ,
విలువకుండ నన్ను ధరను నీటబాదిజేసి గదుపు,

అంబరమున తారవోలె వెలుగుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె చొక్క నాకు రక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తనవగ రక్తి లేదు,
నమ్మధరణి జన్మనీక నాదు బావు మాపివేయి,

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనను నయ్యెదనిక,
మొరలికొత్త భ్రష్టుడనయి మోహుప్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము లందగలన, నీవరముల తీవసంది,
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు వేడుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలువబోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్క

వాళసుతవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులగ స్వీకరింపు

సఖుండవంటి సఖియవంటివి!

సఖుడవంటి సఖియవంటి సర్వముగను నీవంటి
దొంగలను నెంచబోను దోసిలొగ్గి వేడుకొంద

మాతవంటి పితవంటి మధుర గోవు బృందావనంటి
చీకటంటి దోమలంట చీకటులు దీప మంట
నీ ప్రేమ వెన్నెలంటి నేల్పులకు పొంగునట
లోకమంత నడుమునేల సర్వమంత ధూళివంటి

సూర్యచంద్ర గ్రహములెల్ల సూటిగ వీను నీవెయంటి
గురువులోపి దైవతంటి దూర్గమే గల దేవలంట
కన్నతల్లి చేయిచ్చి కలకాలము ఉంటివంటి
పుత్తా మది ఒంటపసి పూర్ణబ్రహ్మ యంటి

ప్రియుని వోలె నిన్ను తలచి ప్రియము గూర్చుకుని యడిగితి
ప్రేయసివలె నేనలంచి ప్రేమ గీత బాడితిని
పాపబరెను యేడ్చి నిన్ను పాలనిమ్మ టంటిని
తల్లివోలె భయముతెచ్చి బుజ్జి పలుకు పలికితగద

చేతనమౌ సర్వభ్రాంతి సృష్టియంత నీవయంటి
అంటువారిని వారిగలసి యాలింగన మొనర్చలే
పుట్టినంత చూడజాల పుట్టినింట కేనుటోడు

సాంప్రదాయ గర్వములతో చనువుపిది తగవులాడి
ఆత్మవిభుని మధ్యలోయిక అపరిప్రేస గొలుపోతి
ఇష్టవచ్చి స్వామికరుణ నష్టబొందు జనులనడుగ
అహంములేనివారె ప్రభువు నాత్మకైన చుట్టమునట

అహంమువలన నీ విధముగ నన్నిపనులు ధ్వంసమయ్యె
అహంమువలన జీవితమున నాత్మవిభుని బొందనైతి
అహముమానిది వినయముగను నమ్రతునిదె గొలుతువింక
అరనిరేమి యిష్టమగునో యాపనులను జేయుచుందు

వేడ్కకోలకు గాదుస్వామి

వేడ్కకోలకు గాదుస్వామి నేడి నిన్ను బిలుచుట యిటు
పూవు తేనె పుప్పొడులను గ్రుచ్చిన విరజాజులివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమగు మొత్తలందు
పూచిన పువ్వు రేకల మధుపుష్పమయ్యె నా హృదయము
వేడుకకయి కాదుస్వామి నేడి నిన్ను బిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకీల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను నరుగు దెంచుమని బిల్చుట
పూర్ణహృదయ బింబమునిక బూర్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణబాల శుచికిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు లీలలన్ని కోర్కెగాదు
శుచియగు నా హృదయశోభ శుభ్రమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసే క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిమలు నా హృదయము
ఆశలేమొ తీర్చుకొనగ సరసిగాదు నిను బిలుచుట
అందములను నాదు నీదు సుందరిమన గలుపుటకయి

ఈ విరహము వేదనముల నిటుల నిన్ను నే బిలుచుట
మత్తుకొలకు గాదుస్వామి మధురులెంది గాదుస్వామి
కోర్కెకొలకు గాదు లేక కోర్కెదీర్పమనియు గాదు
కొసను మిగులబుండు నాదు కోర్కెలన్ని ద్రుంపమనుచు

కాఱుమబ్బు పొరలయందు

కాఱుమబ్బుపొరలయందు కాంతిరేఖ యెచ్చటిదిట
దిశలుక్రమ్ము చీకటందు దీపకాంతి యెచ్చటదిట

నిన్ను జేరు కాంక్షగూడి నిఖిలమంత నన్వేషించి
అంధకార తమసులందు తిరుగుచుంటి నీ కొఱకును
కారుమబ్బు లావరించి నావలదు తీరమైన
నిర్జనమగు యీ స్థలముల నిఖిలము గిరిపొద లడవుల

ఈ మనసుకు తలపులెన్నొ పట్టిబాట రాతలెన్నొ
ఇటులె దోపుచుంటి నడచి యెటుపదం సుటి కనగ వినక
క్రోసులెన్నొ నడచితినిటు క్రోసుగింక నడిచినోదు
కోర్కె దీపసంకేతము కొనవలెనను నిటులె నడతు

గిరులవెన్నొ యడ్డునిలిచె గిరులనన్ని దాటిపోతి
నదులవెన్నొ యడ్డునిలిచె నదులనన్ని దాటిచనితి
అడవులెన్నొ దారినిలిచె యడవులన్ని దాటితిగద
ఇంకనైన గానరాదె? ఈశ! నీదు నాలయంబు

ఏమిజరిగె నా మనసున యెటులనయ్యె చిత్రగముగను
కోర్కెలన్ని దీరినటుల కోర్కెలన్నియును నశించె
కామములన్నియు నశించి శాంత్యమేదొ గలిగినటుల
నిన్ను జూచినటు నటింతు నిజము? చెపుమ? యంతయునిది

కాఱుమబ్బు పొరలలోన కాంతిరేఖ జూచుచుంటి
చిక్కనైన చీకటులను దీపకాంతి జూచుచుంటి
అణుఅణువున చిత్రముగను నిన్ను జూచుచుంటి స్వామి
నేను దీపమునను గలనః నిశ్చయము దెలుపలేను.

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి, నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంతువేల? విధునినింద జేతువేల ?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ ?
నోటస్వామి యని పలికెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - ఇది చపలము వికృతమగును

లోకచింత నొదిలితినని లోలో పలికెదవు నెపుడు
కోర్కెలపము పెనుగులాట కూర్చి నిలువదొక్క క్షణము
క్షణము మౌనమూనపుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొంతలెన్నొ యెక్కెదవిల

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహమిలను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
వరులఘనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొపల్కి
కంటనీరు గార్చునటుల కొలుచిచ్చు పెట్టెదవిల

చీమచిట్టుమని గతచిన చిరిపివేలు పెందుచేత ?
పాముజూచి పెలపునంది పాటిపోదు పెందుచేత?
పక్షిపై రు ప్రాలకుండ పరగ మంచె నెక్కి తినిల
ఇన్నియాశలుంచుకొనుచు విధునిజేర గోరదగున ?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మవంచకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిమిషమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటిలోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె శిక్ష నిమ్ము

నాకెవరును లేరు జగతి

నాకెవరును లేరు జగతి నాదు కష్టముల హరింప
నే నెవరికి గాను జూడు। నిన్నొకనినె నమ్మితినపు

ఎవ్వరెవరో చుట్టములట యెవ్వరెవరో బంధువులట
చూడగ నీ బంధమింత చిత్రముగద। చోద్యముగద।
ఎవరికెవరు చుట్టములిల? యెంత చిత్ర స్నేహ రీతి
నే నెవరిని దలంచి జేర నిన్నుదప్ప నమ్మను గద

బంధువులట నుండ నిమ్ము భ్రమలు తెంపులను చిత్రము గద
నెట్టులేమి? భ్రాంతులేమి, గిట్టుటేమి చోద్యముగను
ఇంతలోనె యెన్ని యాశ లెన్ని యాస లెన్ని కథలు?
శాంతి తాను జారగొనగు కాంతి మొగుల నేలరాయు

జగతి స్నేహ నీరసములు క్షణము క్షణము మార్పునొందు
అంతలోనె యూటి పాడి యలరు సుఖము లనుభవించు।
అంతలోనె రోష శోక మగ్నశిలల వ్యథల నొందు
ఈ విచిత్ర ప్రకృతులను నే మనుచును మదిదలంతు?

బ్రతుకు జగతి చిత్రము గద। బ్రతికి సుఖము లొందదాల
అడుగడుగున వేదన గద। అరయ వ్యథరె ప్రతి జీవికి।
సుఖముల కయి బరితపించు సుఖము చేరి కలద దసలు
గాయపడిన శరీరమెను కలగి యసువు లొదులుచుండు।

జగతి యందలి మమతలన్ని సర్వము త్యజియించితింక
నే నెవరికి దాపుచేర నీ పదముల నమ్మునాథ।
వేదనలతో నీ కోరికయి వ్యథను జెందు కలహంసను
విమము। హంసగాను మిదిగో। వేగ పరమహంస గలుపు

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవతి చేతి చలువో, యే పరముని తీపి చూపో,
ఈ జనమున నాదు కోర్కె.. యీ విధముగ సఫలమాయె।

తనువు నంత తేలమెత్తె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు నిక్కరింత బూతి క్రొత్తదనము వచ్చె।
గత దినముల నందిసున్నాయు గాసరావు ఎటు జరిగెనో।
పూవు వలెను విరిసి నేను పులకరించు చెందుల కిటు,

నాడు యనెడి భావములు నాళమొందె నాదుమదిని
'నాదు తేదు' అనెడి నూతన నవ్య పథము దొరికె నాకు।
చిదిమిన రుచి దీపమువలె [illegible] కాంతి గోచరించె
ఇట్టి త్యాగ గుణ్య ఫలము ఎట్టి దీపదూత చలువో,

నిత్య రహిత సుఖము నందు నీడసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కానిపించె।
స్వచ్ఛ విశాల గంగవోలె స్వచ్ఛమైన బలము దొరికె
భక్తి యునెగి మధురలాలసా శక్తి మీర నిచ్చిరెవరో,

కోరికలను కొసలు తెగెను క్రోపెదంగ దూరమేగె
శ్రీ పదములు [illegible] మనసి చిందులాడె సుందరముగ।
ఇంద్ర నీలమణులవలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీద పొంగడవలె భక్తి చక్కగాడె నేడు।

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కిర్తి జాగృతులలో శక్తిలేదు।
పరమ పురుష! నీదు భక్తి నగవశించి దప్పితి స్పృహ।
చిత్తమందు తలచి దలచి శ్రీ పదముల తేర్చుకొనుము।

ఇదియే చివరి మహాప్రస్థానము!

ఇదియె చివరి మాట స్వామి! ఇదియె చివరి చూపు స్వామి!
మాటమంతి యుండదు యిక మనసు నినును స్వీకరించి!

కదలలేను మెదలలేను [illegible]
నీదు దారి నీ స్థలము నిలిచి [illegible]
చేతుల నిటు [illegible]
కనికరించి యిప్పుడైన [illegible]

కనులయందు బొరలు గ్రమ్మి [illegible]
కనికరించి యడుగు వెంట [illegible]
లోకమంత నిండుగను [illegible]
నేడా రేపా! నాదు యాత్ర! [illegible]

పలుక మాట వినగరాదు [illegible]
అలచి యలచి బంధు [illegible] చంద్రు
చెవులయందు [illegible] చెలగు [illegible] ధ్వనులు
సన్ననైన మురళి వినగ జాలను విర [illegible]

ఆకలెప్పుడో [illegible] మెప్పుడో! అదియు సరిగ తెలుపలేను!
నిదుర నెప్పుడు పోవగలనో నిజము నాకు తెలియదు గద!
గత దినముల స్మృతులు నన్ను [illegible] పరమ పురుష!
జరామరణ శోకములను జాగృతినయి [illegible] చుంటి!

తెలుపున దిక నేమిలేదు! [illegible]
కనగలేను వినగలేను [illegible] చేయలేను!
ఇంక నిన్ను పిలువను మరి [illegible] నిన్ను దలపను సుది!
మరల జన్మమివ్వబోకు! మరల [illegible] వ్యధల నీకు!

వరవు లడిగి వ్యధనుజేయం

వరములడిగి వ్యధనుచేయ, వాంఛలడిగి క్రుంగదీయ,
విలపకుండ నన్ను ధరను నీలబాదితేసి గలుపు,

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె తొక్క నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు,
నన్నుధరణి జన్మనీక నాదు రూపు మాపివేయి,

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును?
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహారింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనను నయ్యెదనిక,
మొరటికొత్తు భ్రష్టుడనయి మోహముగ్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేరె
నేను సుఖము అందగలన? నీవరముల తీవసంది?
వరములేల విశ్వభర్త, తచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినవది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలవటోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్కు.

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులగ స్వీకరింపు

ఇంతటి నిక యీ కథసరి!

ఇంతట నిక యీ కథ సరి। ఇట్టి నేను గనలేను మఱి
ఇంతటనిక యీ మోహసరి। ఇంక విన్న బిలువను మఱి

ఇక యిప్పుడ జగతిలోని యార్తి వ్యథలు వినగ నగును
అటుపయిపుడ నిన్ను జేర సాక్షి ఘోష వినగ వచ్చు
ఇంట బయట చీకటిగద। యిలను బ్రదుకు బరువు గాగ
బ్రతుకు లేక బ్రదుకు చుంటి బ్రదుకు బరువు భార మవగ

అన్న వస్త్రములను బొంద నలమటించవలెను యిలను
నిలువ నీడ గూడు వెదకి నింగి తొంగి చూడవలెను
ద్రవ్య హీనులిలను గ్రుడ్డి గవ్వ విలువ జేయుదు గద
ఏమి సృష్టి స్వామి! నీదు ఈ ప్రపంచ చిత్ర రచన!

పరుల దుఃఖములను జూచి పలు విధముల మది కృశించు
ఒంటి కంట నీరు జూచి నాదు కనులు చెమ్మగిల్లు
దీని జూచి లోకమందు లేమి నాదు మఱచి పోదు
ఏమి చేయలేక నేను ఇలను ముఖము దాచుకొందు

జీవకోటి వ్యథలు జూచి జీవ మేలయించు రోయు
ఏల యిటుల వికృతులను వెలయజేసి తీపుదమివి!
ఇలను ఆదర్శాల బ్రతికి ధరను శాంతి బొందజాల
ఆర్తుల నిటు గావు స్వామి నాదరింపు ప్రాణుల నిటు

ఇదిగో! చిక్కి శల్యమైతి ఇదిగో నేను తోవుచుంటి
నాదు బ్రదుకు వేదనలతో నలిగి ముద్దలాయె గనుము
నాయసువుల నోములుచుంటి। నాదు వ్యథలు భస్మమవగ
నీవె జగతి నిలిచి మఱియు నీదు చిత్ర నాటకమున

తెలుపున దిక యేమి లేదు !

తెలుపున దిక యేమిలేదు తేటదెలుపి విన్నవింప
వివరముగను సాదు కదను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు, లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసిలొగ్గితినిటు
కథను దెలిపి చిట్టి పలుకు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేరు నాకు
నీదు కరుణ సోకు పలుకు నిరతము విదె నా పనియని
ఇంక నెటుల విశద పఱతు? విది పలుకనె దెలుపలేదా?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటులాడెదనని
వినుమె జేరునంత పలుకు నిదురబోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనొరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నయము మీర దెలిపి తెపురా।
చెప్పి చెప్పి వినుపుటుకిది చెవిటివాడ వేమొ స్వామి।

మఱల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుప్తు లొద్దు।
మఱల మఱల జన్మ నీకు మఱల మఱల వ్యధల నీకు
అసలు నేను లేక నీలొ నంతరించజేయు స్వామి।

దివిజ మేఘ జాలము నుండి

దివిజ మేఘ జాలమునుండి భువికి ధారాలు బిందువులుగ,
పుడమి తల్లి వేదనలను పులకరింప నేగు చుంటి.

స్వచ్ఛ శుభ్రకాంతి తోడ సచ్చిదేవ కాంతవోలె
దేవగురువు దృష్టివోలె భువనమునకు నేగు చుంటి.
ఆదిదేవు కరుణ జూపు నభయ హస్త ముద్రవోలె
విశ్వ విభుని దూత వలెను వేగ నేను బోవుచుంటి.

ధరణి దీనవారి స్వామి దయను వేడ దోసిలొగ్గి
ఆర్తిని విని ప్రభువు పంపునంది తరలి బోవు చుంటి.
స్నిగ్ధ ముగ్ధ ధవళ శ్వేత శ్రీలు విరియ బాలవలెను
అతి వయ్యార మొలకబోయు నప్సరసగ నేగుచుంటి.

పుడమిపైని ప్రాలి భువిని పూర్ణతేజముగను జేసి
సత్య శుభద పథము జూపి నవ విధులను నింపితి గద.
సకల జీవ రాసి మిగుల సంతసించ ముదము నొంద
శిలల గిరుల కడిగి కడిగి నలుపు తెలుపు జేసితి కద.

కుసుమములకు తావినిచ్చి ఊర్మి రసము ఫలములకిడి
చిగురుల కతి క్రొమ్మొగ్గలుగుల చిగురులంద జేసితి కద.
విశ్వమంత మంగళమయి వేయి దీపములు వెలుగగ
బాష్పమునగు నాదు కనుల హర్ష బాష్పములు వాలికెను.

నేను నేడు లేను భువిని నే గలిగిన రూపులేదు.
అఖిలలోక సుఖము కొరకు ఆత్మ సర్పణమును జేసి
వరుల శాంతిలోనె సర్వ ఫలముల చవిచూపితి నిటు.
ఇటులె నను సృజనజేయు యింకనెన్ని జన్మలైన.

ఏ స్థలమున నీవుగలవొ!

ఏ స్థలమున నీవు గలవో యాస్థలమున నేనుండెద
నీదు నామములను గలసి నీపదముల సేవఁజేతు

నీలి మేఘములను నీవు నిలిచియుంట జూచి నేను
వనమయూరినయి నటనము నొనరజేయుచుంటిగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియ నచ్చెరువుల యుంటివిసి ప్రభు

సుమము నేను మధుపుగనిను సూక్ష్మముగను సింగజూచి
భ్రమరమునను తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినిచ్చి నవపులకలు గలిగెన మరి?
పులకరింపు గలిగినదని ఏ పుదెలుపు చున్నది దర

మధువసంత ఋతువునందు మదిముదమయి యుంటజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూ యని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు నవరసములు విరిసెన ప్రభు
విరువకేమి, నవచిగురుల విందు నివ్వ కలిరంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాకు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను ద్రోణిజేతు
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యూడిగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నిన్నె కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

ఎన్ని జన్మలైన గాని!

ఎన్ని జన్మలైనగాని యీ భూమిలో సృజియింపుము
పుణ్యభూమి భారతిలో — పుట్టి గిట్టు నటుల జేయు

ఈ దేశపు సంస్కృతిలో నే సువర్ణ జ్యోతి గలదో
నా మనసున జీకటులను నడుదెసలకు జెదర జేయు
మణి మంటపమందు దీపమాలవోలె భాసిల్లును
కాంతి నిచ్చు నీ సంస్కృతి సంస్కారము నెటుల మఱతు?

ఏ దేశపు మునులు ఋషులు యే స్వర్గపు దేవగురులా
యాజ్ఞ మంత్రములు నన్నా నవుడె దేవతుల్య జేసె
మనిషిని మాధవుగ జేయు మంత్ర మెటుల గనుగొనిరో
భక్తి మీర స్తుతుల జేసి ప్రణతులిడుదు మోకరిల్లి

ఈ దేశపు కవి కల్పన యే భువనమునందు గలదు?
మందమందపు గొల్ల వలెను మనుజుల నందలివి పలుపు
సత్యము శివ సుందరములు సౌందర్యము నడుగడుగున
విశ్వ విభుని కేళియిలను విమలదారు లమరించిరి

ఈ దేశపు చతురశిల్పి యేవిరించి సహపాఠియొ
వెన్నపూస పిసికి నటుల వన్నె జేసె నల్లరాళ్ల
అపురూపపు శిల్పములను నడుగడుగున వెలయ జేసి
భువిని దివిగ జేసిన నా పూజ్య శిల్పులను స్మరింతు

విశ్వ విభూ! వినుము నాదు విన్నప మొకటాలకింపు
వీడు సేవ మాతృసేవ బేధ మేమి లేదు గాదా
స్వర్గ మాతృ వదనమునయి శ్రీతిలకము నీవెగాన
జన్మభూమి జేరి గొలుతు చలియింపక భక్తి మీర

విజయ మంగళమును గూర్చు !

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథమునను నడుచు నూహ గలుగ జేయు స్వామి

విశాల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయమిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడ లిల లేశమైన మిగులకుండ
నీదు బిడ్డలందరకు నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నెంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ ములను నుండి దరిని జేర్చు
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతరిక్ష మునుగ శాంతి సుఖము నిచ్చి
జీవన పవ పథమునందు జీవితమును నడుపు నటుల
అసూయ సత్య దుష్టశక్తి మంతరింప నీవు దమిసి
స్వర్గసీమ జేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సోదా మేము నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానమును దొలగి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి నిజము దెలియు కరుణ జూపు
భువిని దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద

విషయ సూచిక

గీతి పేరు	పుట	గీతి పేరు	పుట
1. ఎన్నాళ్ళ నుండియో	1	30. [illegible]దినగూడ మెసలెదుటిద	30
2. విమలమైన నీధామమై	2	31. [illegible] [illegible]దవంచు	31
3. మధురమైన నీ[illegible] రూపు	3	32. [illegible]గలదెదొ [illegible]బోదు	32
4. అటుచియుటచి పలుకిలేను	4	33. ఏదొ తెలియని[illegible]తో	33
5. యుగయుగములనుం[illegible]	5	34 [illegible]నేల నంగుకొనుము	34
6. గంధము విడె దప్పజేసి	6	35 నీ[illegible] [illegible]	35
7. నాడుహృదిట ప్రమిదాయె	7	36 [illegible]మైన [illegible]ము	36
8. చుక్క లెన్నొ యాత్రసమున	8	37 [illegible]	37
9. నా తెనుగున ప్రాయముంటి	9	38. [illegible] దొంగ	38
10. నవవసంత చైత్రరథము	10	39. [illegible]వేమి	39
11. ఈవిషాద గీతికిక	11	40. [illegible]నేల [illegible]	40
12. ఇంతియేని నావిసటులు	12	41 పెంటవత్తు [illegible]నె	41
13. చిన్నతనమునుండి నేను	13	42. విశ్వ[illegible] [illegible]వున	42
14. జీవులెన్నొ లోకమందు	14	43. [illegible] నలుగురుండిది	43
15. ఓరిమి విహరించుమేగె	15	44 కలకాలము[illegible]	44
16. భవసముద్ర మీదలేను	16	45 [illegible]దె [illegible]లయ్య	45
17. ఒకటి మనసు నూహజేసి	17	46. ఈయనంత విశ్వమంత	46
18. అన్నమడుగసున్నమునిదు	18	47. ఎన్నిమాట్లు దమ్మునెదవు	47
19. ఇంకనేల నీకు నాకు?	19	48. ఒక్కొక[illegible] మూనితవిదె	48
20. ఎంతదూరమీపయనము?	20	49. [illegible] నీ[illegible]?	49
21. సారహీనమైన జగతి	21	50 దీ[illegible] [illegible]యె	50
22. ఎట్టి జన్మ పుణ్యఫలమొ	22	51 [illegible] [illegible]లోసి	51
23. ఆటలాడు బొమ్మవలెను	23	52 నీదు తప్పులెంతవేమి?	52
24. వరములడిగి వ్యధనుతేయ	24	53 ఎన్ని బాధ[illegible]	53
25 జగతియందు నిలుపనేల?	25	54 విన్న జా[illegible]లేదు	54
26. మనసులోని మాటదెలుప	26	55 [illegible] [illegible]వంటి	55
27. పాటపాడి దెలుపుచుంటి	27	56 [illegible] [illegible]లవా	56
28. చందమామ వెన్నెలవలె	28	57 [illegible] తప్పుజూపు	57
29. క్షణముగతి నిలువదేల?	29	58. లేదనుచును [illegible]	58

ప్రతులకు

పి. దుర్గారావు, యం.ఏ.,యస్

చెయికుపల్లి పోస్టు. (వయా) నక్రేకల్

నల్లగొండ తాలూకా నల్లగొండ జిల్లా

ఇక్కట్టులను గలుగజేసి

ఇక్కట్టులను గలుగజేసి యింక నన్ను వ్యధ సలుపకు
చిక్కగనను జేరదీసి సఖునివలెను బ్రోవరాద

నిన్ను జేరగోరుచుందు విన్నపముల వినవదేల?
ఎన్నొ ప్రశ్నలేసి నన్ను వెనుకజూచు జూచెదేల?
చాలు చాలు నీదుపోరుదు పరీక్షములిక నుపుజేలు
త్రిప్పజాడలెన్నొ జెప్పి తిరుగవెడల మనెదవేల?

ఎన్నొ దూర దేశములకునేగి తిరిగివచ్చితిటుల?
రక్తసిక్తమాయె స్వామి రాళ్ళు పదము లొత్తుకొనగ
ఇన్ని దినములిను గంటి యింక నాకు దిగులు దీరె
ప్రేమ నీరిబలికివేమి? ప్రియములెన్నొ దెలుపవేమి?

పూవువోలె పరిమళించి పులకరింప మనెదవేల?
రెండునాళ్ళ ముచ్చటగద యెండి రాలిపోనటగద
నలుగురు ననుజూచి నవ్వ నవ్వులాట సేయుకొనక?
నన్ను జేరదీయుమింక నాదు మనసు పల్లవింప

సన్నగనను వేలుజేసి చిన్నచూపు జూడబోకు
నిన్ను జేరపోవు కొరకె సన్నుతియిదె విన్నపమిదె
అలసటలను దీర్చబోకు నలసిపోతి నెపుడొ స్వామి
మాటలయిటు ప్రొద్దుబుచ్చి మదిని చింత హెచ్చనీకు

నాదు కోర్కెలేమిలేవు నదు ఆశ లేమిలేవు
మాటమంతి పూయజేసి మనకల సను ద్రోయబోకు
సుఖమ శాంతి గలుగజేసి శోకచెలను వేలుసేయు
అంజలిలివె స్వామి నీకు నాదరించు శీఘ్రముగను

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల?

నీదు విందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుంట
శశి విశాల పూర్ణబింబ చారుజ్యోతి జూపవు గద
విరియ చంద్ర హీనకాంతి విరియు కేళులేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిశ్చయముగ తపనజేసి
వన్య నృత్యవర్తి యగు ధన్యకేకి వలెను నుంటి
జల సమృద్ధ శ్యామ నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి?

నీదు చిత్ర నక్షత్రములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లోలుపు నక్షత్రఖని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు?

కోటి మదనతేజ నీదు గుణములు నిటు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మృదు దివ్య మధుర మురళి పాట పాడవేమి?
వరగ విముఖ సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి?

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు?
మర్త్యతలపు గమ్యములను మాయ లెన్నొ జేతువేల?
నిన్ను వీడ నీదు చరణ నిత్య భక్తి వదలజాల
నీదు మనసు కలుగు వఱకు నిన్నె మదిని దలచుచుందు

చంద్రకాంతు లెందుకని?

చంద్రకాంతు లెందుకూ—ప్రసన్న భాష లెందుకూ?
ప్రభువియోగ తాపమునే బరిహసించు ను మదికీ?

రాజహంస విపమం బాడు రగులు మనసు నేదమలుము
సతినగు నను విడిచి చనియె పతి దూర ప్రదేశములకు
అతనికోరి యాకలిపితి యూచనము బాలు నాడు
మధుర భాషలెందుకూ—ఈ—మందహాస మెందుకూ?

నాటినుండి నేటివఱకు నా మనసున శాంతిలేదు
నిదురలేదు నీడలేదు చెదురు కురుల దువ్వలేదు
మలిన వస్త్రములు ధరించి మధుభావముల విడిచినాను
మదనగీత మెందుకూ—ఈ—మధు వసంత మెందుకూ?

ప్రళయమయ్యె నాడు హృదిని పలువిధముల సుప్రభాన వీచె
పతివిజాడ కౌగిలిత క్షణము బ్రదుకలేను నిజముగ
ఆటుపోటు సలుపుగోడ బాధ్యముగు నెడు మదిని
శాంతిగీత మెందుకూ—ప్రసాదనాద మెందుకూ?

మనసు చెదరి మాటరాక మౌనముద్ర దాల్చి నేను
గాలికెగురు ధూళివలెను తూలినోలి పడుచుంటి
ఆశలన్ని మాసి దీపమారిపోవు వేళయందు
ప్రేమగీత మెందుకూ—ఈ—ప్రియ విలాప మెందుకూ?

హంసదెలుపు నాత్మవిభుకు నలరు నాడు వలపుతేట
ప్రభువు వచ్చువఱకు నేను బ్రదుగనేమొ పుడమిపైని
'నీ కొఱకయి యెదురుజూచి విరతము మది దగిలపించి
అసువు'లిడిచె ననుచు జెపుమ యతని శాంతినొందు మనుమ

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు, అంతియేన నీ మవునము?
ఇదియువింతె, అదియునంతె, యెనష్టలేకిది యెంతసేగునో,

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలువెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత, వంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతిఁ జరగుచుంటనేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమనుగుట వలదనేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల నమయమెపుడు?
నీదు శక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదు శక్తిఁ దెల్లవారు

భాస్కరుడెపు డుదయమొందు? పద్మ మెపుడు వికసమొందు?
చందమామ విందుతెరలు జగతిలింద నెనమయమొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్ర భ్రమణమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాటయితిని

క్రుక్కిపోయె దేహమంత ఖార్ణమాయె నాదుమనసు
నిన్నుగొంటు వెదకుంటా నన్నివేళల దెచ్చుకొంటి
ఏలకింత జాగుచేతువు? ఇంకనేల ముందువెనుక,
నాతునమున నీ కనేమి వలపుగలదొ తెలుపరాద?

మనకు దూరవాసనంచు మదిని భ్రమలు గలవాయెమొ
కాలమూర్తి నడతుసంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలపదగున,
ఇంకదూర మెచ్చితగద యింక నిన్ను జేరెదనుమ.

కంటిశోక మిందకనే!

కంటిశోక మిందుకనే కలవరించు టిందుకనే
పతిగ శిలకు మాలవేసి సతిగ మారితిందుంకే

కుముద చంద్రకాంతి కొలను కుమిలి వలవరించినటుల
విధుని జేరి పరవశించ విరహమొందు చుంటినిగా
రూపుజూపు చెందుకిటుల? రూక్షమొందు చెందుకిటుల?
మూర్ఛనంది దెసవిడప్పి మునిగిదేలు టిందుంకే

నీరులేని కొలనులోని నీరసపుగు మీనమటుల
ప్రభు వియోగ తాపమునను బరితపించు చుంటినిగా
కాళ్లగట్టు చెందుకిటుల తరలిపోవు చెందుకిటుల
వీణమీటి శోకగ్నీతి వీధిబాదు టిందులకే

వదువసంత మానమందు మావిపూలు అలరినటుల
ప్రభు సమైక్యవాంఛగూడి బరితపించుచుంటినిగా
సత్తువదులవేసి నేడు నరసనుంత చెందుకిటుల?
మలిన వస్త్రములను దాల్చి మదిరుదించు టిందులకే

పృధివి మేఘ జలముకొఱకు బీటవారి నటుల నేను
ప్రభుని హృదిని మోముజేర్ప పరవశనుగు చుంటినిగా
కరగ్రహణముజేసి నన్ను కరుణజూడ దెందుకిటుల?
దీనముగను దిశలజూచి దిగులుచెందు టిందులకే

తలచి తలచి లోకమంత తర్కనెత్తి నన్ను జూచి
శిలను పతిగ స్వీకరించి సిరులనేమి పొందెననుచు
వారి పలుకు నన్యక్రోధి పరుని విన్నవలచి శిటుల
శిలవుకాదు దివ్యపురుష శ్రీపతివని ఋజువుపఱుపు

కాగలదేదో కాకపోదు !

కాగలదెదో కాకపోదు రాగలదెదో రాకపోదు
ఇంత వంతమేలస్వామి యిలనువేల్పు నీవెకాదె?

జన్మ దుఃఖమని తలచుచు జడభరతుని రూపుగాల్ప
నే గలనని యనుచు నాతో నిలిచితీర మాదెదవిక
దాపుకొచ్చి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిత్రిప్పి మోముత్రిప్పి చరచర యెటొ వెడలెదు గద

లోకకర్మ జలధియందు నికలాతనయి నే తపించ
'శరణ మిదిగో' 'దరులు యివిగో' 'దరినిజేర్తు' నని బలికెదు
నిజమిదికద యనిదలంచి నీ కౌగిలికయి కరములూప
'ఇటు లెరమ్మ' 'రమ్మ'టంచు నిట్టు జారిపోయెదవేటో

'పురమి మాయ' యనుచునేను పూర్ణచింత నందియుండ
'భయములేదు 'శే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనిదలచి నీదు సారస పదముల భరించ
పాదుకలిటు యుంచుపోదిని పదములెపుడో మాయమగును

దారితప్పి బాటమరచి దైన్యమునను నే కృశించ
పథికునిగను కలిసి నన్ను 'పథముజేర్తు'నని బలికెదు
కొంత దూరమేచ్చి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకేవత్తు

మూలనిధిగొ నిచ్చుచుంటి మదివి ప్రేమ వెల్లవవగ
స్వీకరింపు లేదయింత చింపి తునిచి-ధూళిగలుపు
అంతెకాని యింతులేవి యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్ము

బంధములను విడగజేయుము

బంధములను విడగజేయు బాంధవుడని దలచితి నిను
బంధములను జిక్కిరినిదె భవమునందు బందినయితి

రాత్రిపవలు గడచిపోవు రయమున నిల దినములన్ని
కాలగమన మేఘ ఘటల గడచిపోవు శాంతిలేక
నేనుగూడ పలవరిసుంటి విరహధులగు దినములవలె
శోక మొలుకుచుంటి కంటి చుక్క లొక్కటొకటి రాల

కడలి అలల తరగలేల? కడకు క్షణము శాంతిలేక
రుదనజేయునేల నిటుల? వేదనలతొ నెవరికొఱకు?
అటులయుంటి నేనుగూడ అర్ధపమున ఘోషవలెను
అలసియుంటి బొబ్బలెట్టి 'హా'యని కరుణించవుగద

నింగిదార లేలమెలయు? విలిచి రాత్రులందులోజా
మాసిపోవవేల చేరి మరిని శాంతి నొంది పొంది
శూన్యమందు నటులయుంటి చుక్కలవలె చోద్యముగను
నీదు దారి జూచుచుంటి నిలిచిదారి దీపమువలె

కంటినీటి జాలలివిగొ కడలి గలియ నేగుచుండె
అలసిపోయె యా అపులు విని యడవి మృగములన్ని బెదరె
కోరియున్నైతి ఇదిగో చూడు ప్రేత రూపనైతి
చింత నిన్ను గూడకట్టు చిత్రమువలె నేనయితిని

నా విషాదగాధ ముగిసి నవ్యజీవ మెపుడు గలుగు?
జగతి బంధనములనుండి జరిగిపోవు టెపుడు జరుగు?
ప్రియబాంధవ నిలుచుచుండ ప్రేమజూప రావవేగ
ఒక్కసారి పిలుపు వినుము అంతనెపుడు నిలువస్వామి

అఱచి యఱచి పలుకలేను !

అఱచి యఱచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను దెలిపెదనిక,

అటుపోటు అలంవోలె ఆత్మవిభుడ, యని పిలిచిన
నా మాటలు వినగరావా, వినియుగూడ మఱవగలవా,
అందులకిటు మౌనముగను సుందరముగ దెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారికొలను కదలినట్లు,

పిసుకుపాను గాలివలెను ఘెళఘెళమని పిలిచితిగద,
దరికిరావా నాయలపులు దయగలుగదు వినియుగూడ
మూగివోలె బెదరుటేల మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలా ఊగి మనము విరియునట్లు,

భూమికంప మొందినట్లు భూమి బ్రద్దలైనయట్లు
పెదవులదర గుండెలవియ పెద్దకేక లేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను దెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినట్లు,

అగ్నివర్షకములు పగిలి యాకసమును దాకినట్లు
వేదనంతా నీకా అఱయు రోదనముల దెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ దెలిపెదనిక
మౌని లోకరీతి నాదిలి మౌనముద్ర దాల్చినట్లు,

నరనరక్తి భావకరను విరసమేల స్వామి! నాతొ
ఏదయెు నొక్క సుదినమందు నేకమగుదు విన్ను బొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియెమున నేమయెత్తు, అఖిలభావ మెటులటగునొ,

తరలిపోకుమ నన్ను బాసి

తరలిపోకు నన్ను బాసి తావికెందొరదో జూడు
మరచిపోకు నన్నువదలి మధురఫలము రుచులజూడు

భజనచేయ చేతగాదు. భక్తిపాట గీతిలేదు
పాటపాడి యాటయాడి పలవరింప నేయలేను
మోమునెత్తి యెటులనీకు ముద్దుమాట విశద బలుకు
నీదునామముల దలచుచు నీలితెరల నాటునుంటి

పూవులెన్నొ దెచ్చి నిన్ను బూజసేయ సిగ్గులగును
మాలగూడను చేయ నాదు మదిని యేవొ వెరపులగును
మోమునెత్తి యెటులనీకు ముద్దుమాట విశదపరతు?
నీ యెదుటను నిలువజాల నీదుచాటు నుండదలతు

మనసులోని భావములను మదిట కలచునటుల నీకు
పాటలందు పదములందు బలుక నాకు దెలివిలేదు
నామనసును దెలిసినీవు నన్ను కలియవత్తు వనుచు
వేచి నాసలుడుచునుంటి విదపయేమి జరుగునోకద?

నీదుపేరు నోటపలికి నిన్నుబిలువ నొప్పదు మది
సిగ్గుతెరలు నా మనసున సిరివన్నెల నొలకజేయు
నీవురాగ నేమిజరుగు? నిన్ను బలుకరింప గలనె?
మాటరానిపెదవివిప్పి మదినిమాట దెలుపగలనె?

ఇటులనేను బలుకలేను ఎదురునిలిచి ప్రభునితోడ
స్వామివచ్చి 'ఏమని' నను బలుకరింప నిటులతేత
పలుకుపాటలేక స్వామిపదములపయి వ్రాలెదలరి
కంటనీరు తొణుకుచుండ కనులుమూసి మోమెత్తుదు

శూన్యమైన నా హృదయవనం

శూన్యమైన నా హృదయము సుడులు రేపి కలయువేళ,
పాడుబడిన కొలనులోని యలల నేల కదిపెద విటు,

అంకురాలు శిశిరమువలె నాకలిమి నేత్యజించి
మోడువలెను నా విలిచిన మోదశూన్య జీవితమున
మఱల చిగురుటాకు తోడ మమతల మణిమాలికల జేసి
నవ వసంత రాగములను నా మది పులకింతువేల,

తీగెవలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతజేయు నాదుమదికి
మఱల చంద్రరేఖ జూపి మనసు తలపు మార్తువేల,
వెన్నెలంతతో నా మనసును వన్నెదేల చిలికెద విటు,

ప్రేమహాధార ఇంకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తిమరుగు త్రిమిరలోని దీపకళిక వలెను నుంటి
ప్రేమహాధార లందజేసి స్నిగ్ధకాంతి పులకలిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్తువేల,

అంతులేని మార్గమందు నాకలేని పథికుడనయి
నీదు నామమును స్మరించి నిర్మలముగ బోవుచుండ
తీరములను గలుగజేసి ద్వీపములను సృజనజేసి
తీయని సుఖములను నిచ్చి దీప్తినేల నిచ్చెదీవు,

నీదు జ్యోతి గలిసిపోవ నిదుర నాకు లేవ, స్వామి
బంధనముల విశదజేయు భావ గలుగునేమొ నీకు,
ఘర్ష మోదములను చిలికి యాశలెల్ల జూపెద విటు,
నిమ్మళేర దారిజూపు నీకయి క్రమమెంది తిటుల,

పతివి నీవు సతిని నేను

పతివి నీవు సతిని నేను పగయదేల నీకు నాకు;
కలిసిమాట లాడరాదా; పిలిచి పలుకు పలుకరాదా;

యుగయుగముల ప్రణయము ప్రభూ! యుగయుగముల బంధనమిది?
ఇదిగో! సూత్ర మీ ముడులును విది యఖిలము నీకు దెలియు
ఏలయిటుల దూరమునుగను కలగి తొలగి తిరిగెద విటు;
ఒంటరిగను నొంచెది నన్ను నోరచూపు జూడదగునా;

ఈ విరహ మదెన్నినాళ్ళు; ఇట్టి శోకమెన్ని నాళ్ళు;
మింటిచుక్కలెన్నొ గాదు కంటిచుక్కలన్ని రాలె
పక్షివోలె యెగురుచుంటి; పసుగులెత్తు మృగము వోలె
చేపవలెను స్థిరముబేక చిత్రమాయె నాదు బ్రతుకు;

అలలవలెను కలచుచుంటి రాత్రినన్ను ప్రోవమంచు
దాసివలెను దలుగుచుంటి దాస్యవృత్తి జేతుననుచు
ప్రేయసివలె దిఱుగుచుంటి ప్రియముజేయ రమ్మనుచును
భార్యవలెను ప్రక్కనుండి పరిచరియలు జేతుననుచు;

రావదేల యొక్కసారి; నీవదేల నన్ను కలిసి
కంటినీరు తుడిచి నన్ను బిగికరించు కోర్కెలేదా;
ఇటుల నన్ను వ్యథనుబరుప యిష్టమైన కార్యమేమొ
విరహబాధ సలుగజేయ వేడుకైన చర్యయేమొ;

సుఖమునకును వెల్లువెత్తి చోద్యముగను వేచియుంటి;
నీదు మర్మగుణము దెలిసితి నిజపథమును దెలిసికొంటి
మదిని పెదలు తెల్పు వినుము; హృదిని పెదలుఘోష వినుము
ప్రళయమైన బాధ మదిని ప్రతిబింబము జూచు కొనుము;

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భువనబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బంధిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖమీచు లరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సుస్మితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబఱచు

నడుచుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలుపెగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకేటొ మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువంతకు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
కాంత పర్ణకుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు!

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకేల? యీ ప్రయాన లెందుకిటుల?
నరుడు బొందు నాశలవిల నరుడు ద్రుంచుకొందు కిటుల?
నరుని విచ్చివావిజేసి నటుడు నలుపులేల మొమె?
ఈలీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు,

రాత్రి వేళ ప్రొద్దు బోయెం

రాత్రివాల ప్రొద్దుబోయె [illegible] యుండక స్వామి!
ఇటుల [illegible] పీడుగాను, పాడినాడు।

సంధ్య వెలుగు [illegible] జగము
మాటుమణగె [illegible] మాయమయ్యె దలన [illegible]
దీపముల [illegible] వెలెసు జూచుచుంటి!
నీవ వెలెసి [illegible] నీ హృదయము [illegible] కొనవ!

రాత్రియం [illegible] చుక్కములగు [illegible] మధ్య
తెల్లనైన [illegible] విరిసె
వెచ్చనైన [illegible] తో [illegible] పుష్పములల
కలిసి మెలిసి [illegible] సాగె గంగ యమున ధారలవలె

నల్లనై [illegible] తెల్లసిగసు మోముజూచి
జలజపత్రి [illegible] చెను భ్రమరము లల
అధరము [illegible] మధుర సుదను తీల్చుటను గనుగొని
భయము [illegible] బాధ నీకదేమి దెలియు!

తెల్లవారి [illegible] వెలియక [illegible] నిదురపోతి
నీలి [illegible] నిర్మలమగు నేల పైని
నల్ల [illegible] వెసలి వచ్చి
కలువ [illegible] సాగె నేమి చెలుదు!

ఇటు [illegible] వ్యధను [illegible] కింకమీద!
నల్లనైన [illegible] నివేదనవి దలగు వేమొ!
నవ్వను ప్రభు [illegible] నాదు భాగ్యమని దలిచెద!
[illegible] స్వామి! [illegible] వెలుగు అందు!

జ్యోతి నేల విడిచితివిటు ?

జ్యోతి నేల విడిచితి విటు? జ్వాల నేల విడిచితి వటు?
సుంత వెలుగిచ్చేని నీకు యింత గర్వమెందులకిక?

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇప్పుడు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంతనైన విశ్వవిభుని వంకలేక భజనసేయు.

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు పాట పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి యల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల? కమలనాభు నాశ్రయింపు.

నాడు ఋషులు ప్రభుని దలచు నవకవనము తీరెను గలవు
అరయ నేడు పామరజన యశ్లీలము పలెనుగలను
శుచి మలినపు తారతమ్య చోద్యము లిక తెలిసెనుగద?
అహము నిన్ను వింతజేసె నహంకారమును పరిభవింపు

సుఖములవలె నాశచేత శుభనిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలా తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య ములనుండి దరికిరాక
వలనులలిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల?

అహము విడిచి నమ్రతలను నాత్మశోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము.
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు.
సర్వులయుడు దరిగొని నిను సర్వమందు గలిపివేయు.

పూవువోలె నవ్వరాద!

పూవువోలె నవ్వ రాద పులకరించి పోవరాద
చిగురువోలె యసుపు చింతలన్ని బాపరాద

పూవుల చిగురులను దెచ్చి పూజలెన్నొ జేసితి నీకు
తెమ్మెరెన్నొ విరచిగొప్ప రేయిబవలు కొలిచితినిను
పెదవి కదలి నాడుపదిని పెన్నిధులను జిలుకవేల?
నవ్వు నవ్వి నడుమంగని పువ్వుల వి. చిమ్మవేల?

పగటి కలువపుష్పవోలె కాంతిమేల? చింతలేల?
నేలజూచు ఘనమువోలె నేలజూపు లేలస్వామి?
నవ్వు నవ్వి [illegible] సరసములు జిలుకరాద
నవరంగుల [illegible] మాధురాద?

ఉదయించు సంధ్య రేఖలవలె ఉల్లసితపు మనకలేల
జాలువారు [illegible] హాస్యమువలె వెలుగరాద
శరణ నాలి [illegible] మాలమువలె మురిసిపోదు
నీదునిండు సొగసు [illegible] విందులకును దోపుడుగు

పిలుపు పొలుపు దాగనలె ప్రియవచనము లాడరాద?
[illegible] దాటవోలె పరిహాసము లాడరాద?
నవ్వులుపెన్ని మించె నీదు [illegible] కాంతి సొబగుజూపు
దివ్య చక్షువులటొ నిప్పు దీప్తిమీర దోచుచుండు

ముగ్ధ [illegible] కలెను దూరముగను సొక్కియేల చిరిగెదవటు
తెరచాపెనుక [illegible] మాడు [illegible] గొల్లభామ రీతి
నాట్యవేదికెక్కి [illegible] జూపరాద?
ముసుగులేల? తెరలవేల? ముచ్చటలను దీర్పరాద?

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమర్రి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపముననుగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగాని కారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారు వ్యాధిగ్రస్తులైరి. వారి స్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొ[illegible] నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని. వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

[illegible] ప్రియసఖి [illegible]?

[illegible] ప్రియసఖి [illegible] ప్రియసరిసను?
వి[illegible] చేయుచుంటి [illegible] గడచెను

[illegible]
[illegible] నొంచె [illegible]
[illegible] నొంది [illegible]
[illegible]

[illegible] సాగ [illegible] కొల్లలుగ
అలలతో [illegible] వేసి [illegible]
నా [illegible] వేసు? [illegible] నేమి?
నాదు [illegible] నా [illegible] గను [illegible]?

[illegible] కొమ్మ [illegible] మరియు [illegible] కోర్కె [illegible] కొమను?
[illegible] కోర్కె దీరెనసుచు
ఏయు [illegible] లివియో
నాడు కోర్కె దీ [illegible]

కలలనేల [illegible] వేచెవిటు?
ఈయుం [illegible] పటల యిటుల
[illegible] వీచుచుంటి
కినులు [illegible] దీర్చ [illegible]?

ప్రియసఖి[illegible] నన్ను నిటుల ప్రేతమునరె [illegible] తేయదగున
వేల [illegible] వేధచేయబోకు కలచి
అరిగి[illegible] తనగినోతి [illegible] చూపు మారిపోతి
విరహమనగ [illegible] వెల్టిద ప్రభు! [illegible] మింకనైన

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు,
అల్పబుద్ధినైన నేను నరసి యెటుల జూతు స్వామి,

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట, యణువులు పరమాణువులట,
పరమమైన యణువునందు పదవిదీర్చియుందు వంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను,

నగమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
వల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియిల్లు కదలలేను కొండకోన లెటుల దోదు,

కాలిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మణి కోరి దీప్తి నిత్తువంట
దీపమునికే జూడజాల, దివ్యమహసు నెటుల జూతు,

భక్తి విలిపి సత్యమందు రక్తికెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుందువంట
యజ్ఞయాగ తపసు లెచట, అయ్యో, అయ్యో, యెచటనేను,

అల్పులందు నల్పతరప్రభు, ఖలులయందు ఖలుడనేను,
మనసునిల్పి నిన్ను జేరు మర్మమెఱుగు యుక్తిలేదు,
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి,

నిట [illegible] గాధ నీ తలపులు

[illegible] నీ [illegible] నిజముగాదు [illegible]
[illegible] నిజము దెలియగ [illegible]

[illegible] పుటలో [illegible]
[illegible] కాంతిబొందు [illegible]
[illegible] నీ [illegible] తలపు [illegible]
[illegible] మనసు [illegible]

[illegible] దిక్కు [illegible]
[illegible]
[illegible] హోమము [illegible]
[illegible] యత్తు [illegible] నే మొ

తెల్ల [illegible] రోమ [illegible]
[illegible] త్త [illegible]
[illegible] కాంతగను [illegible]
[illegible] సుక్ష్మ [illegible]

[illegible] పునగీత నే [illegible]
[illegible] సంతసమున దలతు నేను
[illegible] మాది లేదు [illegible]
[illegible] నిటులనుకొని

తో [illegible] గూడ లోకజీవి నగుచునంటి
తో [illegible] అని [illegible] సూచిత్రో
మాట [illegible] సమూల [illegible]
[illegible] అందుకొనుచు [illegible]

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము? ఎంతకాల మీ ప్రణయము?
చెలగి హర్ష కోశములతో జలధినీదు టెన్నినాళ్లు?

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుజేరి తనువు పరిమళింతు వేల?
క్షణము నిలిచి తనువుకలిపి కలగి వేగ జనెదవేల?
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు.

నింగిపైని మేఘమువలె నిలిచి తిరుగు నాప్రియుడన
హృదయవీధి మెఱపు మెఱసి సదయహృదయు డదృశ్యుడవక
తనుదు రెఱచి జాడసరికి తనుమరుగయి దాగెదవేలా
కంటినీటి కోశములను కరిగి భూమి దడుపుచుండు

శుకమిరూపుదాల్చి నేను పులకరించి జాడసరికి
నీలమేఘ శ్యామువవయి నింగి నాట్యమాడెదుగద
తావుతేరి సేదదీర్చి దయనుతలచ వెందుకేల?
మానమంత వలపుతోని సుగధిప్రణయ మెందులకిక?

వనముదాటి గిరులదాటి శూన్యమునకు బోవు నాదు
వీతరూపు దాల్చినన్ను వీతపెందుకేల స్వామి?
కారికాచి తరుడునిలిచి దయనుతలచ వెరవులకిటు?
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు?
తప్పు నేను తెలిసికొంటి తగువులేదు నీకు నాకు
నీవు నేను నేను నీవు అనుకొనుటయె నాదు తప్పు
తెల్పుచుండు మనసు నిన్ను నాదయను జూడదగున?
వెలయుచుండు మనసు నిన్ను కంటితోడ జూడదగున?
నేతలెత్తి ప్రొక్కుచుంటి స్వీకరింపు కరముజాచి.

కంటశోక ధారలేల!

కంటిశోక ధారలేల? కరిగిపోని భావమేల?
నేడుగూడ రేపుచున్న నీరసించుటేల ప్రభూ?

యుగయుగముల బంధనమిది జగమయిన ప్రభు దేవ దలచు
అలిగి మనసు మనసు ఏల? అంతులనేల జేతువు రాదా?
ఏల నలిగి నీవు ఏడ్చెనో? ఏది పలిగను దెలిసికొనవు
కంటి నీరు నొలికి కరుణ గలుగు మనసు జెందరు ప్రభు

ఏమి తప్పు జేసినావొ, యెటుల నీవు దిరిగినావొ
అందు ఒటుల మోము త్రిప్పి ఉలుకక జెందె నీదు పిలుపు
తప్పు దిద్దు కొనక నీవు తగువు జేయదగునె యిటుల?
తప్పు దిద్దుకొనుము ముందు తరువాత హృదయశోక మొలుకు

ఎవిష్ట నీవు లిలను గలవు ఎంతమంది జనులు లేరు?
వారలెల్ల ప్రభు సఖియులె స్వామివారి భర్త హర్త
వారలెల్ల నీవలె అహం వగలు జెంద జూడలేవ?
ఎందుకింత యుగిటములు? ఏకి సతివ ప్రభుకు నీవు?

కంటిధారలొలుకు మాను కఠిన గలుగు ప్రభుకు నిజము
నిశ్చలమగు భక్తితోడ నిలుపు మనసు ప్రభుని దలచి
వేదనలను శోకములను విలపించుటలన్ని మాను
నిర్మలమగు కొలనులోని నీరజమవలె కొంత తొలుకు

మరియు భ్రమలను విడుము మాధురిమల తొలకరింప
బొట్టు దిద్దుకొనుము నుదుట చెలువొలెపచ్చ నగుము
ఈ విరాగ పరిహాసములతొ విటుల ప్రభుని చేరలేవు
కామమును త్యజించి నిలుపు కంటిముందు నిజము ప్రభువు

ఒక్క శపథ మూనితి విదె

ఒక్క శపథ మూనితి విదె ఒక్క వ్రతము పట్టితి నిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె పొరలెత్తి అహరహము నిను దలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుమలు నీ కొఱకయి యీ సొగయుట

ఆవరకను ఈ వరకను అరనిముసము శాంతిలేక
విధినిగామములను ఎఱిగి విసువులేక చింతనలతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువుసంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చులేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీక్షతనయి సేయుచుందు

సజ్జనులతో స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురపోవు నంతవఱకు నీ గురించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి।

తీపి మాటలేల స్వామి?

తీపి మాటలేల స్వామి దయలేని హృదయమేల,
వాంఛ దీర్చకుండ నిట్టి వాక్యములను బలుక నేల,

సర్వజ్ఞుడ వైతివి నీవు సర్వమోహ వెలుగు తోడ
క్రీగంటను జూచి నన్ను క్రీడకు నను గొల్పెదవు
పరవశించి పులకరించి పరుగున నిటు తరలి రాగ
చుక్కలోని దూరముగను చూపు కందగ వెందుకేల,

అల విరిసిన సుమము నిచ్చి యతి వినయపు వలపు దెలుప
అలగ హస్తము ద జూపి యటులె జరగునని బలికేదు
ఏది నీదు మాట నిజము యెటుల నమ్మియూరకుందు,
మాట నిలుపుకొనవి నీదు మంచి తనపు టేల చెప్పుమ,

మురళీ మ్రోగి నాదు మదిని మూర్ఛలేల చేసెదవిటు,
రాగ గీతి బాడి నాదు మదిని యేల లాంచెద విటు
రాసిలోగ్గి నిన్ను వేడ జెప్పెన నను నీదు హృదికి
చదలి యాదరి లో అనుబంటి యార్ద్రమున ఘోషవోలె

తీపిమాట లింక వినను నిజమైన మురళి వినను
ముగ్ధభువన మోహనమగు సుఖ కిరలము జూడ నింక
నాదు ప్రేమ దెలిసి బలుక పటన సేయ శ్రేయసీవలె
మాటలేల వేయి యింక మాటలు సరి నీకు నాకు

అయిన నొక్కమాట స్వామి హృదయమింక వినతి సేయ
నోట బలుక బోను గాని నాదులు సేయ మాని యెపుడు
పలుకు ననుచు నే బలికిన పలుకు నిజములని తలపకు
పలుక లేవినాడు నీతో పలుకే యాగెనని దెలియుము

వేడ్కకొఱకు గాదుస్వామి

వేడ్కకొఱకు గాదుస్వామి వేడి నిన్ను బిలుచుట యిటు
పూవుతేనె పుప్పొడులను గ్రోలిన విరజాజులివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమునగు మొత్తలందు
పూచిన పుష్పరేకల మధుపుష్పమయ్యె నా హృదయము
వేడుకకయి గాదుస్వామి వేడి నిన్ను బిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకునివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకీల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను సరుగు దెంచుమని బిలుచుట
పూర్ణహృదయ బింబమునిక బూర్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదిలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణాల శుభకిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రసలసన్న కోర్కెగాదు
శుచియగు నా హృదయరేఖ శుభ్రమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసే క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిమలు నా హృదయము
ఆశలేమొ దీర్చుకొనగ నరసిగాదు నిను బిలుచుట
అందములను నాదు నీదు సుందరిమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల నిటుల నిన్నునే బిలుచుట
మత్తుకొఱకు గాదుస్వామి మధులు జెంది గాదుస్వామి
కోర్కెకొఱకు గాదు లేక కోర్కెదీర్చమనియు గాదు
కొసను మిగులదుంగ నాదు కోర్కెలన్ని త్రుంపమనుచు

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచుటేల? విభునినింద జేయుటేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ పిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని పిలిచెదు నెటకొ మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - ఇది చపలము వికృతమగును

లోకచింత నొదిలితినని లోలత పిలిచెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్చి నిలువదొక్క క్షణము
క్షణము మౌనమూనపుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొంతలెన్నొ యెక్కుదవిల

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొప్పునటుల పరుషపదము లెన్నొపలికి
కంటనీరు గార్చునటుల గాలిచిచ్చు పెట్టెదవిల

చీమచిటుకుమని కదలిన చిదిపివేయు వెందుచేత?
పాముజూచి వెఱపునంది పాటిపోదు వెందుచేత?
పక్షిపైరు ద్రావలకుండ పరగ మంచె నెక్కితినిల
ఇన్నియాశలుంచుకొనుచు విభునిజేర గోరదగున?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిముసమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటి లోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె శిక్ష నిమ్ము

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవతి చేతి చలువో, యే పరముని కృపా చూపో,
ఈ జనమున నాటు కోర్కె యీ విధముగ సఫలమాయె।

తనువు నంగ గేలమొత్తె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు నిక్కరింత బూతి క్రొత్తదనము వచ్చె।
గత దినముల నింది సుమము గానరావు ఎటు జరిగెనో,
పూవు వలెను విరిసి నేను పులకరించు తెందుల కిటు?

నాడి యొనెడి భావములే బాళమొందె నాదుమదిని
'నాదు లేదు' అనెడు నూత్న నవ్య పథము దొరికె నాకు।
చిదిమిన భక్తి దీపమునదె క్రొత్త కాంతి గోచరించె
ఇట్టి త్యాగ గరిష్ఠఫలము ఎట్టి దీపదూత చలువో,

నిత్య రహిత సుఖము నందు నిరసించి బహు విధముల
భక్తి యనెడి దివ్య దివ్య పథము నేడు కానిపించె।
స్వచ్ఛ విమల గంగవోలె సత్యమైన బలము దొరికె
భక్తి యనెడి మధుర లతను రక్తి మీర నిచ్చిరెవరో?

కోరికలను కొసలు తెగెను క్రోధమెడంగ దూరమేగె
శ్రీ పదములు ... మనిషి చిందులాడె సుందరముగ।
ఇంద్ర నీలమణుల వలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీద మీగడవలె భక్తి చిక్కబారె నేడు।

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కర్త జాగృతులలో రక్తి లేదు।
పరమ పురుష! నీదు భక్తి నగవశించి దప్పితి స్పృహ।
చిత్తమందు కర్త దలచి శ్రీ పదముల తేర్చుకొనుము।

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యథనుజేయ। వాంఛలడిగి క్రుంగదీయ,
విలువకుండ నన్ను ధరను నీలబాదిజేసి గలుపు।

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి।
చుక్కలందు చంద్రునివలె తొక్క నాదు రక్తి లేదు।
దివ్యకిరణ మండలమున దీప్తినగ రక్తి లేదు।
నన్నుధరణి జన్మనీక నాదు టావు మాపివేయి।

వరము లిత్తు వేమొ నీవు వరముల మరి నేమగుదును?
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు।
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొరలికొత్తు భ్రష్టుడనయి మోముభ్రాల జనులునవ్వ।

లోకనాధ। తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిపొంద మందలేదె
నేను సుఖము అందగలన? నీవరముల కేవసంది?
వరములేల విశ్వభర్త। వచనమిమ్ము కరుణప్రోవ

కనుట వినుట కాదు స్వామి। గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు। కోర్కెలొద్దు వరుసకెన్నొ కలువటోకు
నీవెనాకు వరసవాని నీవెనాకు దిక్కుమొక్కు

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవనిధులుగ స్వీకరింపు

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు శేటలిఅచి విన్నవింప
వివరముగను నాదు కథను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు, లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసి లొగ్గితినిటు
కథను దెలిపి చిః ఛీ పలుకు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ సోకు పలుకు నిరతము విదె నా పనియని
ఇంక నెటుల విశద లిఅతు? విది పలుకనె దెలుపలేదా?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటు గాదెదనని
వినుమ. జేరునంత పలుకు నిదుర బోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనోరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నియము మీర దెలిపి తెపురా।
చెప్పి జెప్పి వినుపుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి।

మఱల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుస్తు లొద్దు।
మఱల మఱల జన్మ నీకు మఱల మఱల వ్యధల నీకు
అసలు నేను లేక నీలొ నంతరింతజేయు స్వామి।

ఏ స్థలమున నీవుగలవొ!

ఏ స్థలమున నీవు గలవొ యాస్థలమున నేనుండగ
నీదు నామములను గలిపి నీపరముల సేవఁజేసి

నీలి మేఘములను నీవు నిలిచియుండుట జూచి నేను
వనమయూరినయి నటనము నొనరసేయు చుంటినుగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నిచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియ నద్భుతేటుల యుంటుసు ప్రభు

నువునుము. ఎవు మధుపుగనాడు సూక్ష్మముగను సింగజూడ
భ్రమరమునను తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినిచ్చి ననపులకలు గలిగెన మరి?
పులకరింపు గలిగినదని ఏ వుదెలుపు చున్నది గద

మధువసంత ఋతువునందు మదినుత్సవమయి యుండజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూ యని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు పవరత్నములు విరిసెనప్రభు
విడువకేమి, నవచిగురుల విందు నివ్వ కలురంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాకు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను ప్రోవుజేసి
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యూడిగములు జేయుచుండు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నిన్నె కలిసిపోవుట యిక విజము నాదు లక్ష్యము ప్రభు.

విజయ మంగళమును గూర్పు!

విజయ మంగళమును గూర్పు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథమును నడుచు నూహ గలుగ జేయు స్వామి

విహార స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయమిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగజేయి
లేమి హింస పీడలు లేని లేశమైన మిగులకుండ
నీదు బిడ్డలందరకును నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ మడుల నుండి దరిని జేర్చి
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మానస శాంతి సుఖము నిచ్చి
జీవన పవిత్ర పథమునందు జీవితమును నడుపు నటుల
అసూయ సత్వ దుష్టతత్వ మంతరింప నీవుదమిసి
స్వర్గసీమ జేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సదా మేము నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానపు ముదాలటి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి నిజము దెలియ కరుణ జూపు
భువిని దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్పు విశ్వజనులు మోదమంద